PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO



ఉదయం * విజయవాడ గురువారం 18-1 1973 Regd. H No 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 281, 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ జుడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

శ్రీ నరసింహారావు మంత్రివర్గానికి అధికారచ్యుతి

ఢిల్లీనుంచి రాగనే రాజీనామా సమర్పణ: గవర్నర్ ఆమోదం

రాష్ట్రపతి పాలన నేడే అధికార ప్రకటన

రాష్ట్రపతి పాలనను కేంద్ర అమలు జరుప నిశ్చయించిందని పి. వి. వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 17:

శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు నాయకత్వాన గల ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం బుధవారం సాయంకాలం రాజీనామా చేసింది. గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ ఈ మంత్రిమండలి రాజీనామాను సాయంకాలం గం. 5-30 లకు ఆమోదించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు తమ పదవులలో కొనసాగవలసిందిగా గవర్నరు రాజీనామా చేసిన మంత్రిమండలిని లాంఛనప్రాయంగా కోరారు.

గవర్నరుకు రాజీనామా సమర్పించిన అనంతరము శ్రీ నరసింహారావు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మామూలు పరిస్థితి వెలకొల్పే ప్రయత్నములో అప్పుడు రాష్ట్రపతి పరిపాలన విధించాలన్న నిర్ణయం జరిగిందని ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు నేటి మధ్యాహ్నం ఢిల్లీనుంచి హైదరాబాదుకి తిరిగి రాగానే మంత్రివర్గ సమావేశం తమ అధికార నివాస భవనము ఆనందవిలయంలో ఏర్పాటు చేసి, ఢిల్లీలో కేంద్ర వాయకులతో జరిగిన చర్చలను గురించి వివరించారు. మంత్రివర్గ సమావేశం దాదాపు 80 నిముషాలపేపు జరిగింది. ఆ తర్వాత సాయంకాలం 5.20 గంటలకు శ్రీ నరసింహారావు రాజభవన్‌కు వెళ్లి 5—30 గంటలకు గవర్నరును కలుసుకుని రాజీనామా పత్రాన్ని సమర్పించారు.

మంత్రివర్గం రాజీనామా వలన ఇప్పుడు రాష్ట్రపతిపాలన ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడి, ఆంధ్ర ప్రాంతంలో ప్రశాంత పరిస్థితికి దోహదం చేస్తుందని అక్కడ రాజకీయవర్గాలలో ఆశించబడుతున్నది.

రాజభవన్ ప్రకటన

రాజభవన్‌నుంచి నేటి సాయంకాలం కింది ప్రకటన వెలువడింది —

"శ్రీ పి. వి. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం, తన, తన మంత్రివర్గ సహచర మంత్రుల రాజీనామాలను నేటి మధ్యాహ్నం గవర్నరుకు సమర్పించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేవరకు ముఖ్యమంత్రిని, ఇతర మంత్రులను పదవులలో కొనసాగాలని గవర్నరు కోరారు. దీనికు శ్రీ నరసింహారావు అంగీకరించారు.

శ్రీ పి. వి. నరసింహారావు

శ్రీ నరసింహారావు మంత్రివర్గం 1972 మార్చి 20వ తేదీన ఏర్పడింది. అప్పుడు ముఖ్యమంత్రిసహా 29 మంది మంత్రులు ఉన్నారు. గత మాసంలో పదిమంది మంత్రులు ఆంధ్ర ప్రాంతంవారు రాజీనామా ఇచ్చారు. రాజీనామా యిచ్చినవారిలో, రాజీనామా ఆమోదించబడకుండానే వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం విజయవాడలో మరణించారు. ఈ నెల 11వ తేదీన ఏడుమంది మంత్రులుగా ముఖ్యమంత్రి నియమించారు.

శ్రీ కామ బ్రహ్మానందరెడ్డి సమైక్యత పరిరక్షణకు రాజీనామా ఇవ్వగా 1971 సెప్టెంబరు 30వ తేదీన శ్రీ నరసింహారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశారు. 1972 మార్చి 20వ తేదీన రెండవసారి ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆంధ్ర ప్రాంతంలో మామూలు పరిస్థితులు ఏర్పడడానికి దోహదం చేయడానికి, ముల్కీ నిబంధనలవల్ల యేర్పడిన పరిస్థితిని గురించి ప్రశాంతంగా ఆలోచన జరపడానికి రాష్ట్రపతి సమైక్యతను రక్షించడానికి, రాష్ట్రపతి పాలన ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టడానికి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోందని ముఖ్యమంత్రి ఈ సాయంత్రం ఆనందనిలయంలో పత్రిక ప్రతినిధులకు చెప్పారు.



రాష్ట్రంలో కేంద్ర కొత్త రాజకీయ వ్యూహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 17: ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పరిపాలన విధించిన తర్వాత, కేంద్ర నాయకుల అంచనా ప్రకారం, ఆందోళన ఉధృతి కొంత తగ్గి, తాత్కాలికంగా పునరాలోచనకు అవకాశం లభిస్తుందన్న అభిప్రాయం ఇక్కడ కానవస్తున్నది. వేర్పాటువాదులుగా వున్న కాంగ్రెసు వాదులలో తగినంత మందిని, అందులోను ముఖ్యంగా మాజీ—ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర మాజీ—మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి వర్గీయులను, ఆంధ్ర తెలంగాణాలలోని వేర్పాటు ఉద్యమాలనుంచి విడివడేట్టు చేయవచ్చునని కూడా వీరు ఆశిస్తున్నారు.

రాష్ట్రపతి పరిపాలన విధించిన తర్వాత ప్రధానమంత్రి కూడా సమైక్య రాష్ట్రం—వేర్వేరు రాష్ట్రాల ఏర్పాటులలోని మంచి చెడ్డలను గురించి ఆంధ్ర—తెలంగాణ వాయకులతో సమాలోచనలు కొనసాగించడానికి పరిస్థితులు అనుకూలించగలవని భావిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు పరిస్థితులను తట్టుకొనగల శక్తి లేదని, తన రాజకీయ దివాళాకోరుతనాన్ని పూర్తిగా బయటపెట్టుకున్నారన్న అభిప్రాయం కేంద్ర వాయకులలో సర్వత్రా హెచ్చుగా కానవస్తున్నది. ముఖ్యమంత్రి గనక గట్టిగాను, పటిష్టంగాను వ్యవహరించి వుంటే, తెలంగాణా వైపు మొగ్గును అంత బహిరంగంగా బయటపెట్టుకొని వుండక పోయినట్లయితే, ఆంధ్ర ప్రాంతంలో పరిస్థితి ఇప్పటి ఉద్రిక్తస్థాయికి వచ్చి ఉండేది కాదని కూడా అంటున్నారు. కేంద్ర వాయకత్వంలో వ్యక్తం అవుతున్న ఈ అభిప్రాయాలకు తోడు ముఖ్యమంత్రిని పూర్తిగా సమర్థించేవారు కూడ ఇప్పుడున్న ఆంధ్ర రాజకీయ వాదులలో ఆయనతో సాటి రాగల ఉత్తమమైన పార్లమెంటరీవేత్త మరొకరు లేరన్న స్థితితో ఉన్నప్పటికి, ఆయన కేవలం తాత్కారం చేయడం ద్వారా పరిస్థితులు తన చేయి దాటిపోయేటట్లు చేశారని అంటున్నారు.

ముఖ్యమంత్రితో బలహీనతలు, దుష్టరాజకీయాలు ఉంటే, ఢిల్లీలో నడుస్తున్న అధికార రాజకీయాల చతురంగంలో శ్రీ నరసింహారావు ఒక పావుగా వినియోగపడ్డాడని కూడా రాజకీయ పరిశీలకులు కొందరు భావిస్తున్నారు. శ్రీ నరసింహారావు పూర్తిగా కేంద్రం ఆదేశాల ప్రకారము వ్యవహరిస్తూ వచ్చారని, అలాంటప్పుడు ఆంధ్ర ప్రాంతంలో ప్రజ్వరిల్లిన ప్రత్యేకరాష్ట్ర ఉద్యమాన్ని గురించి ఆయనను నిందించి ప్రయోజనం ఏమిటని కూడా వీరు ప్రశ్నిస్తున్నారు.

కాకినాడ వర్గాల వ్యాఖ్య

కాకినాడ, జనవరి 27: తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యాచరణ కమిటీలో ఉద్యోగుల యూనియన్‌లు మరియు ఆఫీసు యేసన్‌ల కన్వీనర్ శ్రీ జి. ఎ. గిట్టా ఈ క్రింది ప్రకటన చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు ఆయన మంత్రివర్గ బృందం రాజీనామా చేసినందుకు ఉద్యోగుల సంఘంవారు హర్షం తెలియజేయుచున్నారని, ఇది వారు పోరాడుచున్న దీర్ఘకాలిక ఉద్యమానికి ప్రథమ విజయమన్నారు. మరియు తమ ధ్యేయం ప్రత్యేక ఆంధ్ర ఆవియు రాష్ట్రపతిపాలన వచ్చినను ఉద్యోగుల నిర్ణయములో మార్పు ఉండదని ద్విగుణీకృతమైన మనోధైర్యంతో ఉద్యోగులతమసమ్మెనుకొనసాగించాలనివిజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి అభ్యర్థన కేంద్రం తిరస్కృతి

న్యూఢిల్లీ, జనవరి 17:

ఆంధ్రప్రదేశ్‌లోపరిస్థితిని సరిదిద్దడానికి తనకుమరికొంతవ్యవధి కావాలని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అభ్యర్థించినప్పటికీ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించాలన్న కేంద్రనిర్ణయంలో ఎలాంటి మార్పు లేనట్లు కన్పిస్తోంది.

గత రెండురోజుల్లోను రెండవసారిగా నేడిక్కడ సమావేశమయినకేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం ముఖ్యమంత్రి వాదాన్ని క్షుణ్ణంగా విస్తృతార్థాలు, రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా, కేంద్రం జోక్యం అవిచార్యమన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

రాజకీయ వ్యవహారాల సంఘం నిర్ణయాన్ని హోంమంత్రి శ్రీ కె. సి. పంత్ ముఖ్యమంత్రికి తెలియజేశారు.

శ్రీ పంత్ ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుని కలుసుకొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితి గురించి కేంద్ర మంత్రి వర్గానికి సంబంధించిన రాజకీయ వ్యవహారాల సంఘం నేడు పరిశీలించింది. ఈ సంఘం సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కిద్దేసేపు అహ్వానించారు. శ్రీ నరసింహారావు వాదాన్ని సంఘంవారి విన్నారు.

పరిస్థితిని అదుపులోకి తేగలవన్న విశ్వాసం తనకు వున్నదని అందుకుగాను కొంత వ్యవధి అవసరమని శ్రీ నరసింహారావు చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ నరసింహారావు సమావేశంనుంచి వెళ్లిపోయిన తరువాత రాజకీయ వ్యవహారాల సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవహారం గురించి మరి కొంత సేపు చర్చించింది.

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధింపు జరగకుండా చూసే ప్రయత్నంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం ఇక్కడ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొన్నారు.

శ్రీమతి గాంధీతో శ్రీ నరసింహారావు సమావేశం జరిపినప్పుడు కొంతమంది సీనియర్ క్యాబినెట్ మంత్రులు కూడా హాజరయినారు ఈ సమావేశం 15 నిముషాలపాటు జరిగింది. ప్రధానమంత్రినివాసంలో కేంద్రమంత్రివర్గం రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశం జరుగుతున్న సమయంలోనే ప్రధాని, ముఖ్యమంత్రి సమావేశం కూడా జరిగింది.

శ్రీ నరసింహారావు హైదరాబాద్‌కు కొద్ది సేపట్లో తిరిగి వెడతారనగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ ఆయనను కలుసుకొని కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నికాభిప్రాయం గురించి నివేదించినట్లు తెలిసింది. శ్రీ పంత్ శ్రీ రావును ఆంధ్రప్రదేశ్ అతిథిభవనంలో కలుసుకొన్నారు.

శ్రీ నరసింహారావు విమానాశ్రయానికి వెళ్లేముందు విలేకరులతో మాట్లాడుతూ తాను ఎలాంటి నిర్ణయాన్ని తీసుకున్నా హైదరాబాద్‌లోనే తీసుకోగలనని చెప్పారు. "హైదరాబాద్‌కు నేను తిరిగి వెళ్లడమే మీకు మంచివార్త" అని ఆయన అన్నారు.

కేంద్ర వాయకులు అచ్చిన సలహా ప్రకారం ఆంధ్ర తెంగాణా ప్రాంతాలలో ఉద్రేకాలను చల్లారచడానికి మామూలు పరిస్థితినుంచి గుర్తరించడానికి అనువయిన నిర్ణయాన్నితీసుకొనేందుకు తన సహచరులతో సంప్రతించేందుకు శ్రీ రావు హైదరాబాద్‌కు తిరిగి వెళ్లిపోయారు.

రాష్ట్రపతిపాలన: కేంద్రం సమర్థత్వం

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలనకు కేంద్ర వర్గం శంకించింది.

పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజీత్ యాదవ్, ఇద్దరు సీనియర్ అధికారులు జనవరి 10 వ తేదీన హైదరాబాదు వచ్చి వెళ్లిన అనంతరం కేంద్రంజోక్యం చేసుకోవాలన్న నిర్ణయానికి కేంద్ర వాయకులు దాదాపు వచ్చారు.

రెండు రోజుల తరువాత కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం పరిస్థితిని సమీక్షించిన అనంతరం కాంగ్రెసు అధ్యక్షుడు పార్టీ ఉన్నతాధికార సంఘాన్ని ఒకటిని నియమించారు. ఆ సంఘం హైదరాబాదులో సమావేశమై రాష్ట్రపతి పాలన విధించడమే ప్రస్తుతపరిస్థితిలో ఏకైక మార్గమని సిఫార్సు చేసింది.

శ్రీ నరసింహారావు 1970 అక్టోబరులో శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్న తరువాత మొట్టమొదటి

(మిగతా 3 వ పేజీలో)

కాంగ్రెస్ శాసనసభ్యులకు పి. వి. ఉద్బోధ

పంచసూత్ర పథకం ప్రచారానికి అవకాశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17: రాష్ట్రపతి పాలన విధించడంవల్ల ముల్కీ సమస్య పరిష్కారానికి ప్రదాని సూచించిన పంచసూత్ర పథకంగురించి ప్రజలకు వివరించడానికి కాంగ్రెసు శాసనసభ్యులకు అవకాశం ఏర్పడిందనిముఖ్యమంత్రి శ్రీపి.వి.నరసింహారావునేటి రాత్రి మంత్రులు, కాంగ్రెసు శాసనసభ్యులు, కార్యకర్తల సమావేశములో ఉద్బోధించినట్లు తెలుస్తోంది.

తమ మంత్రిమండలి రాజీనామాను గవర్నర్‌కు సమర్పించిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు గ్రీన్‌లాండ్స్ అతిథిగృహంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ నరసింహారావు ఈ సందర్భంలో మాట్లాడుతూ ముల్కీ సమస్య పరిష్కారానికి పంచసూత్ర పథకం ప్రజలకు వివరించడంలో కాంగ్రెసు శాసన సభ్యులు తమ నియోజక వర్గాలలో వర్యటన జరపడంలోనైనట్లు నట్లు కేంద్ర నాయకత్వం ఆలోచించినట్లుగా పేర్కొన్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రపతిపాలన సమయంలో రాష్ట్రంలో తిరిగి ప్రశాంతతను నెలకొల్పి, సంస్థమనటిష్టం చేయవలసిన గురుతర బాధ్యత శాసన

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ సమైక్యత రక్షణకే రాష్ట్రపతి పాలన: శ్రీ పి. వి. ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 17 "రాష్ట్రపతి పరిపాలన ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టడం ఆనే నిర్ణయం మనభిమతానికి కాదు. అయినప్పటికీ రాష్ట్రం యొక్క శ్రేయస్సుకోసం అది ప్రవేశపెట్టడానికి నిర్ణయించబడింది" అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఛాంబర్ సాయంత్రం ఆనందవిలయంలో, రాజభవన్‌లో గవర్నర్‌కు రాజీనామా సమర్పించి తిరిగి వచ్చాక పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులు వున్నచోటికి గదిలోకి హుషారుగా చురుకుగా వస్తూ కూర్చునే "కానివ్వండి" అని అన్నారు.

పత్రికా ప్రతినిధులు ఆయనకేసి చూచి ఏమి చెబుతారు అని అడుగగా, అంతకు కితమే రాసి జేబులో పెట్టుకున్న ప్రకటన తీసి ఈ విధంగా చదివారు.—

"ఆంధ్ర ప్రాంతంలో ప్రశాంత పరిస్థితులు వెలకొనడానికి, ముల్కీ నిబంధన సమస్య పై ఏర్పడిన పరిస్థితిని నిష్పక్షిణంగా ఆలోచించడానికి, రాష్ట్ర సమైక్యతను పరిరక్షించడానికి ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడం అవసరమనే నిర్ణయం అలోచన జరుగుతోంది. ఇటువంటి నిర్ణయం తీసుకోవడం సులభం కాదు. అయినా రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడం రాష్ట్ర శ్రేయస్సు కోసమని భావించడమైంది.

నేనూ, నా సహచరులు కేంద్రం తొక్కిన నిర్ణయం వల్ల ఉద్యోగస్థులకు తమకాల పదవులకు గా కక్షిస్తుందనుకుండా తప్పదనుకుని మనసు చేస్తున్నాను.

'పర్యవసాన నా విశ్వాసం ఒకటే ముఖ్యమంత్రి కాంగ్రెసు వారికి, కాంగ్రెసు శాసన సభ్యులకు రాష్ట్రమును ప్రస్తుతము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన మంత్రికి సహకరించమని విన్నవిస్తున్నాను. మా యన్నిమంత్రులు విజయవంతము కాగలదని నాకు విశ్వాసం వున్నది."

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావును పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఇచ్చిన సమాధానాలు ఈ క్రింద ప్రచురిస్తున్నాము —

ప్ర: మీ రాజీనామాను గవర్నరుకు సమర్పించారా ?

స: సమర్పించాను. ఆయన దానిని ఆమోదించారు.

ప్ర: ప్రధానమంత్రికి, కాంగ్రెసు అధ్యక్షులకు మీరు మాట చెప్పారా ?

స: వూహా

ప్ర: మీ మంత్రులలో చెప్పారా ? వారు వున్నారు ?

స: ఢిల్లీలో జరిగిన విషయాలు చెప్పాను.

ప్ర: వారు విమన్నారు ?

స: నేను అచ్చి మాటనే వారు అన్నారు.

ప్ర: అరుగురు శాసనసభ్యులు ఎందుకు రాకుంటున్నారు ?

స: ఈ విషయమే వారితోకూడా చెప్పనికి.

ప్ర: రాష్ట్రపతిపాలన విషయమై మీ వ్యాఖ్య ఏమిటి ?

స: నేను రాజీనామా ఇచ్చాను. రాష్ట్రంలోని పరిస్థితిని గవర్నరు రాష్ట్రపతికి తెలియజేస్తారు. నా వ్యాఖ్య ఏమిటో నా ప్రకటనలోనే ఉంది. మళ్లీ వేరే వ్యాఖ్య ఎందుకు అడుగుతారు ?

ప్ర: రాష్ట్రపతిపాలన పరిస్థితి మెరుగు కావడానికి తోడ్పడుతుందని మీరు అనుకొంటున్నారా ?

స: నా ప్రకటనలోనే అన్ని విషయాలు ఉన్నాయి.

ప్ర: మామూలు పరిస్థితులు వస్తాయని మీరు విశ్వసిస్తున్నారా ?

స: ఆ ప్రకటనలోని ఆఖరు వాక్యం చూడండి.

ప్ర: మళ్లీ ఢిల్లీ ఎప్పుడు వెడతారు ?

స: ఇప్పుడే గదా వచ్చాను. ఏమిటా ప్రశ్న? అని అంటూ "హైదరాబాద్ కబుర్లు ఏమిటి" అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

పత్రికలవారు, ఇక కబుర్లు ఏమి ఉన్నాయి. కబుర్లకు ఆఖరు మాట మీరు చెప్పేశారు కదా ? అని అనగా ముఖ్యమంత్రి ఇంతటిలో మీ కబుర్లు అగుతాయా ? మీరు ఆత్మహత్య చేసుకోబోవడం లేదు కదా ? అని అన్నారు.

ప్ర: ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేవరకు మిమ్మలను గవర్నరు కొనసాగమని అన్నారా?

స: రాష్ట్రపతిపరిపాలన వస్తోందిగదా. నా రాజీనామా ఆమోదించారని చెప్పాను కదా ?

ప్ర: ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ మానక్‌షా వస్తున్నారా ?

స: ఈ ప్రశ్నను మీరు గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్‌గారిని అడగాలి. ఆయన ఎన్నాళ్లు ఉంటారు, వారి తరువాత వచ్చే వారు ఎవరు అనేది తెలిస్తే ఆయనకదా

మిగతా 3 వ పేజీలో

గవర్నర్‌కు బి. వి. విజ్ఞప్తి

ఫైళ్లపై మంత్రులు ఆర్డర్లు వేయకుండా చేయాలి

గుంటూరు, జనవరి 17: ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి రెండు రోజులలో రాష్ట్రపతి పరిపాలన విధించాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నందున ముఖ్యమైన ఫైళ్ళపై ముఖ్యమంత్రి గాని, యితర మంత్రులు గాని ఆదేశాలు జారీచేయకుండా చర్య తీసుకొనాలని ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘం అధ్యక్షుడు మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి రాష్ట్ర గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

బాధ్యతగల అధికారులను బదిలీ చేయకుండా గూడ గవర్నర్ నిరోధించాలని గూడ ఆయన కోరారు.

ఒకవేళ ముఖ్యమంత్రి గాని యితర మంత్రులు గాని ఆదేశాలు జారీచేసినట్లయితే అవి అమలుగాకుండా గవర్నర్ చర్యలు తీసుకొనాలని గూడ శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఉన్నతాధికారసంఘం ఈ 19న సమావేశమయ్యే సూచన

న్యూఢిల్లీ, జనవరి 17: కాంగ్రెసు అధ్యక్షుడు నియమించిన ఉన్నతాధికార సంఘం శుక్రవారంనాడు హైదరాబాదులో సమావేశం కాగలదని తెలిసింది.

ఈ సంఘం రాష్ట్రంలో పరిస్థితిని సమీక్షించి, పార్టీని పటిష్టంచేసి, వేర్పాటువాదులను వారి పంథా నుంచి తప్పించేందుకు తాను అనుసరించవలసిన భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

శ్రీ నరసింహారావు మంత్రివర్గం ఇప్పుడు రాజీనామాచేసినందున ప్రధానమంత్రి పంచసూత్రపథకం అమలు విషయమై మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నాయకత్వంలోని ప్రత్యేకవాదులతో చర్చలు జరిపేందుకు అవకాశం ఏర్పడింది ఇక్కడ ఉన్న ఉన్నతాధికారసంఘ సభ్యులు పలువురు భావిస్తున్నట్లుగా కనిపిస్తున్నది.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఈ సంఘం జనవరి 12వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా సమావేశమైనప్పుడు అత్యధిక సంఖ్యాకులు సిఫార్సు చేసింది. శ్రీయుతులు కె. టి. రామయ్య, పి. వెంకటసుబ్బయ్య, వి. బి. రాజు, ఎస్. బి. పి. పట్టాభిరామారావు మరి ఈ సంఘంలోని కొంతమంది సభ్యులు ప్రధాన మంత్రితోను, కాంగ్రెసు అధ్యక్షునితోను నేడు విడివిడిగా చర్చలు జరిపారు. వీరు రేపు హైదరాబాద్‌కు తిరిగి వెడుతున్నారు.

వాయకత్వం గట్టి సముఖత్వాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

జనవరి 20 లోగా రాష్ట్రపతిపాలనను విధించడంవల్ల కొంతమంది ఆంధ్ర శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ఇవ్వకుండా నివారించ వీలవుతుందని భావిస్తున్నారు.

విజయవాడలో కర్ఫ్యూ

విజయవాడ, జనవరి 17: విజయవాడలోను, పటమటలోను నేటి రాత్రి 10 గంటల నుంచి రేపు ఉదయము ఆరు గంటల వరకు కర్ఫ్యూ విధించారు.

ఎన్టీఆర్‌లో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితి దృష్ట్యా కర్ఫ్యూ విధించడం అనివార్యమైందని జిల్లా మేజిస్ట్రేటు పేర్కొన్నారు.

తంపనితిలంపుగా రాత్రి పది గంటల నుంచి కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రకటించడం పౌరులకు ఆశ్చర్యం కలిగించింది.

నేటి ఉదయం ఆరు గంటలనుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 'బంద్' ఇక్కడ ప్రశాంతంగా జరిగింది.

బంద్ పూర్తి అయిన తరువాత బస్సులు కిక్కిరిసి తిరగడం ప్రారంభమైంది. కొన్ని రెస్టారెంట్‌లు కూడా తెరిచారు. జనం కారణంగా న్యూటిన్ సినిమాలు లేవు. సినిమా మొదటి ఆట జరిగింది. రెండవ ఆట సినిమాను చూడడానికి వచ్చిన జనం అడవారు, పిల్లలు కర్ఫ్యూ హెచ్చరిక విన గానే త్వరత్వరగా ఇళ్లకు వెళ్లారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఆందోళన కారులు నేటి రాత్రి కారడం పూర్తిగిపు జరుప యత్నిస్తున్నట్లు దానిని తిప్పికొట్టడానికి కర్ఫ్యూ విధించినట్లు తెలుస్తున్నది.

బంద్ సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరుగలేదని పోలీసు సూపరింటెండెంటు పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

'నిండుకుటుంబం'లో
కృష్ణ, విజయలలిత.

"బడిపంతులు" చిత్రానికి శాస్త్రవేత్త సతీమణి ప్రశంస

అమ్మదేశంలో విజయడంకా మ్రోగిస్తూ, ఆంధ్రప్రజానీకంలో కొనియాడబడుతున్న త్రిపాత్ర ప్రొడక్షన్సువారి 'బడిపంతులు' శ్లాఘనీయ దీపావళి 22వ తేదీ ఎ. వి.యం. స్టుడియో థియేటర్లో, రాష్ట్రపతి సమక్షంలో చూడడం జరిగింది.

ఆరోగ్యంగా వున్నా, వోర్సుతో 3 గం.ల సేపు చిత్రాన్ని వీక్షించి, బడిపంతులుగా పాత్రధారి నటన బాగుందని, సంగీతం సుమధురంగా వుందని, నరసరాజు గారి మాటలు హృదయస్పర్శి గావున్నాయని, ఇలాంటి వుత్తమ కుటుంబాలతో చిత్రాన్ని నిర్మించిన నిర్మాత సూర్యనారాయణ శ్రేష్ఠులు అభినందనీయులని అభిప్రాయం పడ్డారు.

శ్రీమతి సుబ్బమ్మ ధియేటర్లో చిత్రం చూడడంకార్మికపతి సతీమణి సరస్వతిగిరి బాబుకి ఇదే ప్రథమం.

సినిమా

'చందన"

ఉత్తమ ప్రమాణాలతో చిత్రాలు, నిర్మించాలి. అవి చూచిన ప్రతివారూ మెచ్చి పొందించాలి అన్నదే శ్రీధర్ ప్రొడక్షన్సు పోరధుల ఆశయం. ఆ దిక్కుతోనే నిర్మించబడిన చిత్రం 'తీవిరం' తమ తదుపరి గౌరవంగా 'చందన' అనే మరో ప్రయోజనాత్మక చిత్రాన్ని రంగులో నిర్మించదలంచిట్టు, నరళ సత్యవాదు, సరదాల బాబు అయిన మా గిరిబాబుకే దర్శకత్వ బాధ్యతను వప్పగిస్తున్నట్టు, నిర్మాత సూర్యనారాయణ పేర్కొన్నారు.

'ప్రఖ్యాత పంపిణీదారులు శ్రీ శివరామ కృష్ణయ్యగారి ఆశీస్సులు అభినందనం మా అదృష్టం. ఇకపై మా పథకం క్రింద నిర్మించబడబోవు చిత్రాలన్నింటికీ మా గిరిబాబే దర్శకుడు' అని ప్రకటన వడంతో ప్రత్యేకం నిర్మాత సూర్యనారాయణ.

కృష్ణ చిత్రంలో రామారావు

హీరో కృష్ణ, పద్మాలతో కంటైన్సు పేరిట సమర్పిస్తున్న 'దేశంలో దొంగలు మనుషులు" చిత్రంలో నటరత్న ఎన్. టి. రామారావు, కృష్ణ, అక్కడమ్మబుగా నటిస్తున్నారు. 'సందంటే కాదురం" చిత్ర నిర్మాత జి. పాణిమంతరావు తాజా చిత్రాని నిర్మిస్తున్న కథ ఇది.

జడుగున, విజయవర్మ, విజయలలిత ఎన్నారలక్ష్మి, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభయ్య, అల్లా రామయ్య, ముఖ్య పాత్రలు ధరిస్తున్న ఈ చిత్రానికి రమేష్ నాయుడు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎ. ఎస్. ఆర్. స్వామి నాయుడు, కోటగిరి గోపాలరావు మాటలు వ్రాస్తున్న ఈ చిత్రానికి వి. రాజేంద్రరావు దర్శకత్వం వహిస్తున్నారు. తారాగణం వివరాలు.

—పురివాసి.

21 న కాకినాడలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సమావేశం

ఉద్యమంలో చేరేవారికి తుది అవకాశం: పిన్నమనేని ప్రకటన

("స్వకీయ విలేఖరి")

జిందరు, జనవరి 17 : కాకినాడలో ఈనెల 21 వ ప్రజా ప్రతినిధుల సమావేశం జరుగుతుందనీ, ఈ ఉద్యమంలో చేరని శాసనసభ్యులు అప్పటికైనా వచ్చి ఉద్యమంలో ప్రవేశించాలనీ, ఆ తర్వాతవారు చేరదామనుకున్నా అవకాశం ఉండదనీ కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు.

"కర్ఫ్యూ ఆంక్షలు జరుగుతున్న వేళలో విజయవాడలో శ్రీమానికొండ సీతారామయ్యను హత్యచేయటం ఒక పెద్ద రాజకీయ కుట్ర. దీనిలో ఇంకా ఎంతో రాజకీయ రహస్యకుట్రవుంది. ముందు ముందు ఎన్నో అసక్తికరమైన విషయాలు బయటపడతాయని" ఆయనచెప్పారు.

త్రిపురగ్రామంలోను 100నుండి 400 వరకు మిక్కిలైన వాలంటీరు దళాలు తయారుచేసి, సమితికి మొత్తం 4000 మంది వంతున సమాయత్తంచేసి వుంచుకోవటం, పిలుపు యిచ్చిన గంటలో జిల్లాలో కావలసిన పెంటరుకు పిరుచేరేవిధాన్ని వుండాలి. ఇది వెంటనే జరిగితే పి. ఆర్. పి., సైన్యాల బారినుండి తాము ఈ వాలంటీర్లకు అవసరమైన అన్ని అమాయకులు బలికాకుండా కాపాడగలమని తాము ఈ వాలంటీర్లకు అవసరమైన అన్ని హంగులు సమకూర్చటం కూడా అవసరం.

ఉద్యమానికి కార్యక్రమాలు సమయాలను బట్టి మార్చటం జరుగుతుందని అన్నారు.

ఎన్. జి. ఓ. ల సభలో కూడా ప్రసంగిస్తూ శ్రీ పిన్నమనేని ఇలా చెప్పారు:

జంట నగరాలలో వుండి పమ్మె చేస్తున్న ఆంధ్రులకు సహాయంగా ఆంధ్రలోని పెద్దపెంకు జిల్లాలనుండి జిల్లాకి లక్ష రూపాయల వంతున విరాళాలు పంపాలని చేసిన విజ్ఞప్తి త్వరలో పూర్తవుతుందన్నారు.

విద్యార్థులు, ఎన్. జి. ఓ. లు పమ్మె చేస్తున్నంతకాలం రాష్ట్రంలో ప్రభుత్వం పని చేయలేదు.

లాభనష్టాలు పట్టిక పేపిమాస్తే ప్రత్యేక రాష్ట్రం మనకిలాభమే. అయితే మనం ఎంత తక్కువ నష్టంతో దీనిని సాధించుకోగలమన్నదే ప్రశ్న.

కాకినాడలో ఈ నెల 21వ ప్రజా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. అప్పటికైనా ఈ ఉద్యమంలో చేరని లెజిస్లేటర్లు వచ్చి ఉద్యమంలో ప్రవేశించాలి. ఆ తేది తరువాత గేట్లు మూసివేస్తాం. యిక తరువాత చేరే వారికి అవకాశాలుండవు.

ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామాలకు వెళ్లి ఆంధ్రరాష్ట్రం కావాలనే వారిచే సంతకాలు సేకరణ చేయాలి.

ఉద్యమం నిర్వహించే సంఘాల్ని సమన్వయం అయి క్రమ శిక్షణలో ఉద్యమం సాగించాలి.

పమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ.లు, గెజిటెడ్ అధికారులు బృందాలుగా వెళ్లి, పమ్మె విరమించాలని చెప్పి ఉద్యమంలోకి మళ్లించాలని శ్రీ కోటేశ్వరరావు సూచించారు.

—o:o—

ఆంధ్రోద్యమానికి గుంటూర్లో బి. వి. ప్రభృతుల బిక్షాటన

("స్వకీయ విలేఖరి")

విజయవాడ, జనవరి 17 : మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి.సుబ్బారెడ్డి పౌరధ్యక్షులు ఆంధ్రోద్యమ రథం మొన్నటికి పట్టణవీధుల్లో బిక్షాటనకారుకు బయలుదేరింది. ఈ రథంలో చల్లా సుబ్బారాయుడు, డి. మల్లిఖార్జునరావు, మద్దిసుదర్శనం తెల్లాకుల జాలయ్య, పదేపల్లి నరసింహారావు ఎన్. వీరాచారి ఈ రథంపై ఆసీనులయినారు. చేబ్రోలు హనుమయ్య బి.వి. రత్నయ్య వెంట నడువగా ప్రముఖవ్యాపార వీధులగుండా ఈ రథం సాగింది. మొదట్లో తెల్లాకుల జాలయ్య 1116 రూపాయలు ఇవ్వగా బిక్షాటన ప్రారంభమైంది. శ్రీ వీరాచారి తన ఆనర్గళ ధోరణిలో దాతలను ప్రేరేపించగా, విరాళాలు జడివానలా కురిశాయి. పండ్ల కొట్లవాళ్లు, కొబ్బరికాయలవాళ్లు, పూలు అమ్మేవాళ్లు, విరాళాలు విరివిగా ఇచ్చారు. జైన్ సంఘంవారు 10116 — లు తాడికొండ వకాలరావు 1116— లు బి. జె. రాజిరు. 1116— లు, ఇచ్చారు. మబ్బారెడ్డికి మేనా పూలమాలకు రు. 550 లకు చెక్‌దాపూర్ హాస్పేస్ కొన్నారు. ఇంతవరకు సుమారు 27వేలు వచ్చినట్లు తెలిసింది. ఈ పట్టణంలో బి. వి. బిక్షాటనచేయడం ఇది రెండవసారి.

కేంద్ర మంత్రి కె.ఎల్. రావుకు హెచ్చరిక

విజయవాడ, జనవరి 17 ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి, పాయింట్ సెక్రటరీ, ఎం ఎల్ సి ప్రం పెండలు వెంకటరావు ఇలా ప్రకటిస్తున్నారు ఆంధ్రలో మారణహోమం జరుగుతూ వుంటే మీరు ఇంతకాలం మౌనాన్ని పాటించడం శోచనీయం. మీరు ఆంధ్ర ప్రతినిధిగా నెల్లూరునుండి ఎన్నికై విజయవాడలో దిగిన కాలువలను గురించి కూడా పొంతిగాని వ్యక్తపరచకపోవడం మానవత్వం అనిపించుకోదు. దండలు వేయించుకోడానికి ఎచ్చే ఉత్సాహాలు, సమస్యలు వచ్చినప్పుడు కూడ చూపాలి. ఎంద్రాసులో హిందీ సమస్య ఎచ్చినప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యంగారు రాజీనామా ఇచ్చి నిజ పరిస్థితిని కేంద్రానికి తెలియజేశారు కాని మీరు ఇంతవరకు నోరు మెదపకపోవడం కడు శోచనీయం మీరు తోచిన మార్గాంతరమేమునా చెప్పివుంటే చాలా అనందకరమేవారుకు. కాని మీరు నాకు రాజకీయాలు తెలియవని అమాయకపు పోజు పెట్టడం భావ్యం కాదు ఆంధ్రులు భారతీయులు ఆత్మగౌరవం వుందని కేంద్రానికి చాటి చెప్పుగలరు. దేనికోరకు మీరు మవునంగా వున్నారు. మేము మీలాగానే ఇందిరా విధానాల అభిమానులము. ఇందిరా ఆదర్శముల కొరకై ప్రాణాలర్పిస్తే వనిచేయాలనే చిన్న వయసులో ఉద్యోగాలు చేసుకొనక రాజకీయాలలోకి వచ్చాము. మాకు స్వార్థం ఉంటే మీలాగా ఉద్యోగాలు చేసుకుని చరమదశలో రాజకీయాలలోకి వచ్చేవారము. మేము కాంగ్రెసు. మా ధ్యేయం మానవ సేవ మమ్ముల్ని మనుష్యులుగా పరిగణించబడటానికి వీగ్రోలకున్న స్థాయి మాకు లేకుండా చేయడానికి మీరు ఇప్పటికైనా మేల్కొని వెంటనే ఆంధ్రులకు, తెలంగాణావారికి తగువు తీర్చి చక్కని రెండు రాష్ట్రాలు ఏర్పడడానికి తోడ్పడండి.

—o.o—

ప్రత్యేకాంధ్రకై ఫార్మసిస్టుల నిరవధిక సమ్మె

విజయవాడ, జనవరి 17 : ప్రత్యేకాంధ్ర ఏర్పాటును కోరుతూ, ఫార్మసిస్టులు తమ సమ్మెను నిరవధికంగా కొనసాగించాలని కార్యవర్గం నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్‌ల యూనియన్ (రైలుపేట గుంటూరు) ప్రధాన కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి రామారావు తెలిపారు.

శ్రీ ఐ. బి. రామకృష్ణారావు పై చర్యను ఈ కార్యవర్గ సమావేశం విశేషంగా ఖండించిందియన్. జి. ఓ. తోటుగానే తామూ అదే కోరికలు నెరవేరేవరకు సమ్మెచేస్తామని ఈ కార్యవర్గం తీర్మానించింది. కాల్పులలో ప్రాణాలు బాసినవారి కుటుంబాలకు, ఈ కార్యవర్గం సానుభూతిని అందజేస్తూ తీర్మానించింది.

తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు తాలూకా కిర్లంపూడి గ్రామములో సర్పంచ్ శ్రీ యల్లపు నరసారావు, ఉపసర్పంచ్ కొల్లా సిత్తారావు మరియు పంచాయితీ సభ్యులు 13 మంది రిలే నిరాహారదీక్ష. ప్రత్యేక ఆంధ్ర కావలెను అని కోరుతున్నారు

పోలీస్‌స్టేషన్‌పై జై ఆంధ్ర పతాక

విజయవాడలో సినీ ఉద్యోగుల ప్రదర్శనలు

విజయవాడ, జనవరి 17 : సినిమా వ్యాపారానికి అయువుపట్టయిన పట్టణంలోనివినోద ప్రదర్శన వ్యాపారంలో సంబంధం కలవ్రముఖులు సామాన్యులు ఉద్యోగులు అందరూ నేడు కొన్ని వందల మంది విప్లవాత్మకమైన ప్రదర్శనలు జరుపుతూ కేంద్ర కార్యాలయాలను బంద్ చేయిస్తూ పట్టణంలో పెద్ద పూరేగింపు జరిపారు.

'బంద్' సందర్భంగా నిర్వ్యాపారమై ఉన్న ప్రధాన వీధులలో "సినిమా ఉద్యోగుల" పూరేగింపుకు వివిధ వర్గాల ఉద్యమకారులు, ప్రత్యేకాంధ్ర నినాదాలతో చేరి చూస్తుండగానే పూరేగింపు వేల సంఖ్యకు పెరిగిపోయింది.

ఉదయం 10 గంటలకు విజయవాడ ఎగ్జిబిటర్స్ సంఘం సభ్యులు, 21 థియేటర్ల లోని ఉద్యోగులు, ఆపరేటర్లు యావన్మంది విజయవాడ సినీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులందరూ సినీ పోస్టర్ల సంఘం సభ్యులు, పబ్లిసిటీ సంస్థలు, ముప్పగుగ వారంతా శ్రీనివాస మహల్ సినిమా థియేటర్ వద్ద చేరారు జై జై ఆంధ్ర నినాదాలు, పతాకాలతో వీరంతా కొత్తపేట నుంచి బయలుదేరారు.

పూరేగింపు ప్రారంభం కావటమే అమిత వేగంగా సాగింది. కొత్తపేట నుంచి, ఒకటవ టవున్ పోలీసుస్టేషన్ మీదుగా స్థానిక థియేటర్‌లయిన సరస్వతి, మారుతీల మీదుగా తిరిగి 1వ టవున్ పోలీసుస్టేషన్ చేరింది.

పూరేగింపు అగ్రభాగాన పట్టణ సినీ ప్రముఖులు ఫిలించాంబర్ మాజీ అధ్యక్షులు మారుతి శ్రీనివాసమహల్ యజమాని శ్రీ పి. జి. బెనర్జీ అప్సరటాకీసు యజమాని శ్రీ కడియాల వెంకటేశ్వరరావు ఎగ్జిబిటర్ల సంఘం అధ్యక్షులు శ్రీ దోనెపూడి బ్రహ్మేశ్వరరావు ప్రభృతులు మహోగ్రమైన ఆవేశంతో నినాదాలు చేస్తూ, ప్రత్యేకాంధ్ర కావాలన్న అట్టలు పట్టుకున్న సినీమా ఉద్యోగులు ఉన్నారు. ప్రేక్షకులలో వేలాదిమంది ఈ ఉద్యమాన్ని ఒక దగ్గర ఉండి చూసేవారుకారు. దానితోపాటు కదిలే ప్రేక్షకులుగా మారిపోయారు.

పోలీసు స్టేషన్‌పై జై ఆంధ్రపతాక

అంతలో ఒకటవ నెంబరుపోలీసు స్టేషన్ పైకప్పు మీదకు సినిమా ప్రముఖులు చరచరా ప్రాకటం కనపడ్డది. శ్రీ బెనర్జీ సహ శ్రీయుతులు బాబు, రామమోహనరావు, అప్పారావులు పైకెక్కారు.

పోలీసు స్టేషన్‌పై జైఆంధ్ర పతాకను చూస్తూనే క్రింది జనం కరతాళధ్వనులు, జైజై ఆంధ్ర నినాదాలు మిన్నుముట్టాయి.

టెలిగ్రాఫ్ కార్యాలయం బంద్

ప్రదర్శకుల సంఖ్యను ఉధృతిని చూడగా నిషేధాజ్ఞలను తాత్కాలికంగా ఎత్తివేయటమే కర్తవ్యంగా భావించి ఉన్నట్లు పోలీసు అధికారులు పూరేగింపు దారిని ఆటంకపరచలేదు. అవాంఛనీయమైన సంఘటనలు జరుగని రీతి పూరేగింపును అనుసరించారు. ప్రదర్శకులు టెలిగ్రాఫ్‌కార్యాలయంలోని మొత్తంసిబ్బందిని స్ట్రీలు మా వెలుపలికి నడిపించగలిగారు.

మామూలుగా సినిమాలు ప్రదర్శనకై 'బాబా' పడుతూ తిరిగే మూడు చక్రాల రిక్షా ప్రచార శకటాలన్ని నేడు జైఆంధ్ర నినాదాలు చేస్తూ పూరేగింపులోనే ఉన్నాయి.

వరుసగా ప్రదర్శకులు స్టేట్ బ్యాంక్, పోస్టాఫీసు, టెలిఫోన్ ఎక్స్‌చేంజీలలోని సిబ్బందిని బయటకు తీసుకువచ్చి గాంధినగరంవేపు కొనసాగారు.

పూరేగింపు ఆరంభంలోనే ఎం. ఎల్. ఏ. శ్రీ ఆసిఫ్‌షా యింటిపై శ్రీ బ్రహ్మేశ్వరరావు జైఆంధ్ర పతాకను ఎగురవేశారు.

పూరేగింపులో ఇంకా పోస్టర్ల యూనియన్ ప్రముఖులు థియేటర్‌మానేజర్‌లు శ్రీయుతులు బాబు (శ్రీనివాసమహల్) చంద్రం (మారుతీటాకీసు) లక్ష్మణరావు (పూర్వసీ) కృష్ణ (రాజకుమారి), పి. లక్ష్మణరావు (జైహింద్ టాకీసు), పి. సుబ్బారావు (లక్ష్మీ) మున్నగువారు, తతిమ్మా థియేటర్‌ల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ సినీ ఎంప్లాయిస్ సంఘ కన్వీనర్ శ్రీ కె. శ్రీరామమూర్తి అధ్యక్షులు శ్రీ పి. వెంకటేశ్వరరావు కార్యదర్శి ఎస్. కోటేశ్వరరావు శ్రీ మరుపిళ్ల బాబ్జి యింకా అనేక పంపిణీదారులు గీతావల్లిసిటీస్ శ్రీ సుబ్బారావు మున్నగు పబ్లిసిటీ సంస్థలు శ్రీయుతులు చంపతిరావు(విజయాపిక్చర్స్) (ప్రసాద్(బాలాజీ) మహావీర్ (రాజశ్రీ) మున్నగువారు కానవచ్చారు.

పూరేగింపు సినిమా వంపినీ నగర్‌గానాసి కెక్కిన గాంధినగర్‌ను చుట్టి ఏలూరురోడ్డు చేరింది.

ప్రత్యేకాంధ్రకై ఉద్యమం సాగించే వర్గాలలో సినిమావారు చేరటం యిది రెండవ సారి కాని ప్రత్యేకించి విడిగా యింత పెద్ద పూరేగింపు జరపటం మొదటిసారి.

18నుంచివియత్నాంలో పోరాట విరమణ

న్యూయార్క్‌లో వెల్లడి

న్యూయార్క్, జనవరి 17 : అమెరికా ఉత్తర వియత్నామ్‌ల మధ్య శాంతి సాధనకు సంబంధించి ముసాయిదా ఒప్పందం కుదిరింది. దీనిపై సంతకాలు జరిగి కొద్దిమాసాలలో అమెరికన్ యుద్ధకైదీలందరినీ విడుదల చేయాలన్న అంశంతో సహా పేర్కొనబడిందని కొలంబియా బ్రాడ్ కాస్టింగ్ సంస్థ విన్న రాత్రి తెలియజేసింది.

పైగాన్ ప్రభుత్వవర్గాలవారు పై విషయాలను వెల్లడించినట్లు సి. బి. ఎస్. తెలిపింది.

ముసాయిదా శాంతి ఒప్పందంతో నిమిత్తం లేకుండా అమెరికా, దక్షిణ వియత్నామ్‌లు శుక్రవారంనాటికి పోరాట విరమణను ప్రకటించవచ్చునని పేర్కొన్నది.

ఒప్పందంపై సంతకాలు జరిగిన రెండు మాసాలలోగా తప్పిపోయిన అమెరికన్ యుద్ధకైదీల పేర్ల జాబితాను ఉత్తర వియత్నామ్ ప్రకటించగలదని తెలుస్తున్నది ఒప్పందంపై సంతకాలు జరిగిన 60 రోజులలోగా దక్షిణ వియత్నామ్‌నుంచి అమెరికా సేనలన్నింటిని ఉపసంహరించాలన్న అంశం కూడా వున్నది.

గుంటూరులో మహిళా సేన

గుంటూరు, జనవరి 17 : ఈ నెల16వ తేదీన గుంటూరులో శ్రీ కాసు వెంగళరెడ్డి సభా మేరకు ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి ఆంధ్ర ప్రాంతమంతటా గల మహిళా సంఘాలన్నిటికి ఒకే త్రాటిపై నడుపుటకు గుంటూరు ఆంధ్ర మహిళా సమితివారు సంకల్పించారు.

ఈ నందర్భంగా శ్రీమతి గడ్డె కృష్ణకుమారి అధ్యక్షతన మహిళలు సమావేశమై ఆంధ్ర మహిళా సేన అనే పేరున ఒక సంఘాన్ని స్థాపించారు. ఈ సంఘానికి కన్వీనర్‌గా శ్రీమతి కృష్ణ కుమారి ఉంటారు.

ఆంధ్రలోని ఆయా పట్టణాలలో గ్రామాలలో గల అన్ని మహిళా సంస్థలు ఆంధ్రమహిళా సేనగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని గుంటూరు పోస్టుబాక్సు నెంబరు 122 పిన్ : 21300 గుంటూరుకు తెలియ జేయగలరు.

ఈ నెల చివరి వారంలో మహిళా సేన సమావేశాలు రాయలసీమలో జరుగుతాయి.

త్వరలో ఆంధ్ర రాష్ట్ర సిద్ధికై మహిళలంతా విస్తృత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవలసిందిగా శ్రీమతి కృష్ణకుమారి కోరుతున్నారు.

ఆనంద గజపతి ప్రభృతులకు శిక్ష

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జనవరి 17 : నిన్న అరెస్టు చేయబడిన విజయనగరం కుమారరాజా ఆనందగజపతికి, శాసన సభ్యుడు శ్రీ పద్మనాభరాజుకు, మహారాజా కాలేజీ లెక్చరర్లు ముగ్గురుకు, పి. ఎల్. బి. రాజు, మురళీకుమార్ టి.ఎల్. సత్యనారాయణకు నేడు విజయనగరం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేట్ ఒక నెల సాధారణ కైదు విధించారు.

వీరు నిన్న 144వ సెక్షన్ ధిక్కరించడంతో అరెస్టు చేయబడినారు. వీరికి 'ఏ' కాటా మంజూరు చేయబడింది.

శ్రీ ఆనందగజపతిరాజు కోర్టులో ఒక ప్రకటన చేస్తూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడంలో ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం ఖాతరు చేయక పోవడంతో మేము 144వ సెక్షన్‌ను బుద్ధిపూర్వకంగా ధిక్కరించాము. ఎటువంటి పరిణామాలనైనా ఎదుర్కొనడానికి, ఎటువంటి కష్టాలను అయినా సహించడానికి, ప్రజలు ప్రత్యేక రాష్ట్ర లక్ష్యాన్ని సాధించడమే ధ్యేయంగా అందుకు సిద్ధంగా ఉన్నాము.

సభకు అనుమతి తిరస్కృతి

పార్లమెంటు సభ్యులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు ప్రభృతులు గాంధి స్టేడియంలో నేటి సాయంత్రం జరపదలచుకున్న ప్రత్యేకరాష్ట్ర మహాసభ జరపటానికి అనుమతి కోరగా జిల్లా అధికార్లు నిరాకరించారు.

ఈ సభ జరగకుండా తగిన ఏర్పాట్లు కూడా చేశామని వారు చెప్పారు.

తనఖా బ్యాంకుల డిమాండులు చెల్లించరాదు

ఉయ్యూరు బ్యాంకు అధ్యక్షుని విజ్ఞప్తి

ఉయ్యూరు, జనవరి 17 : ఉయ్యూరు పాకలగ్రామ తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ కె. కోటేశ్వరరావు నేడు క్రింది ప్రకటన చేశారు: —

"ప్రత్యేకాంధ్ర నిర్మాణము, ఆంధ్ర రాష్ట్రమునకు ప్రత్యేక కేంద్ర భూమి తనఖాబ్యాంకు ఏర్పడేవరకు ఆంధ్రప్రాంత భూమితనఖా బ్యాంకులు, కేంద్ర భూమితనఖా బ్యాంకుకు చెల్లించవలసిన డిమాండు చెల్లించకుండా ఆపుచేయవలసినదిగాను, ప్రత్యేక కేంద్ర భూమితనఖా బ్యాంకు ఆంధ్ర ప్రాంతమునకు ఏర్పరచవలసినదిగా కేంద్ర భూమి తనఖా బ్యాంకువారిని, ప్రభుత్వమువారిని కోరుతూ అన్ని బ్యాంకుల నుండి తీర్మానములు పంపవలసినదిగా కోరుచున్నాను.

కృష్ణాజిల్లాలోని భూమితనఖా బ్యాంకుల అధ్యక్షులందరు ది 22—1—73వ తేదీన మధ్యాహ్నం గం 2 లకు ఉయ్యూరు భూమి తనఖా బ్యాంకునందు జరుగు సమావేశమునకు హాజరుకావలసినదిగా కోరుచున్నాము.

"వారానికోరోజే బ్యాంకులపని"

విజయవాడ, జనవరి 17 : ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు జాతీయ బ్యాంకులు సహా అన్ని బ్యాంకులఎదుట రోజా పికెటింగ్ చేస్తున్నారు. ఇక మీదట సోమవారం తప్ప తతిమ్మా అన్నిరోజులు బ్యాంకులను బంద్ చేయాలని, కేవలం వారానికొక్కరోజు మాత్రమే పని చేయనిస్తామని కార్యాచరణ సమితి కార్యకర్తలు చెప్పుతున్నట్లు బ్యాంకు ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

విజయవాడలో విజయవంతమైన మరో "బంద్"

విజయవాడ, జనవరి 17. విజయవాడలో మరొక 'బంద్' ప్రత్యేకాంధ్ర సిద్ధికై ఉద్యమంలో భాగంగా, విద్యార్థుల ఆదేశాలకు నిరసనగా, ఆకతాయి పోకిరీతనంగా పోతూ ప్రమోరాలు చేస్తున్నవారికు నిరసనగా కొత్త మంత్రుల ఏర్పాటుకు నిరసనగా వివిధ ఉద్యమ వర్గాలు, విద్యార్థి కార్యాచరణ సంఘం అందరూ ఇచ్చిన పిలుపు నందుకుని జరిగింది. పట్టణ వ్యాపార, వ్యవహార కార్యకలాపాలన్నీ నేడు బంద్‌పోయాయి

ఆంధ్రదేశంలో ఈ ఉద్యమం ప్రారంభమైనవెనుక, నిత్యమూ సూర్యోదయంతో ప్రారంభమయ్యే 'జై ఆంధ్ర' నినాదాలు ఊరేగింపులు, ప్రజల జైనందిన కార్యక్రమంలో భాగమై పోయింది.

ఉద్యమం అన్ని వ్యాపార రంగాలలోను శ్రామిక పారిశ్రామిక ఉద్యోగులలోను క్షీరనీర వ్యాయంగా కలిసిపోయేటట్లు కానవచ్చే దశలో నేటి 'బంద్' విజయవంతం కావటం పెద్ద విషయం కాదు కాని, బ్యాంకులు, టెలిఫోన్, టెలిగ్రాఫ్, పోస్టు ఆఫీసులు పైతం మూత పడిపోయాయి. బస్సులు, లారీలు ఎక్కడైనా కనపడితే అవి ఆందోళనకారుల నినాదాలతో మాత్రమే కానవస్తున్నాయి తప్ప యితరత్రా సంచలనం లేదు.

సహజమైన బంద్

బంద్‌కు పిలుపు యిచ్చినపుడు పూర్వ కాలంలో బలవంతంగా దుకాణాలు మూయించడంలేదా కత్తులను ఆటకాయించటం లాంటి దృశ్యాలు కానవచ్చేవి. కాని యీ ఉద్యమంతో 'బంద్'అకు పిలుపులు యిచ్చేది అందుకోసేటి కూడా ఉద్యమ వర్గాలు కావటంతో పట్టణంలో ముఖ్యమయిన అంగళ్లు అన్నీ యీ వుదయం తెరవలేదు. పూర్తి సంచలనానికి, యీ దుకాణాల యజమానులు, ఉద్యోగులు యిచ్చే మద్దతు బహిరంగా పూరాకంతటా కానవస్తున్నది.

రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలు యిచ్చినవారికే సమ్మెలమూలకంగాబందైపోయాయి.సినిమాలు మ్యాటినీలు బందైనాయి. అంతేగాక ప్రదర్శకులకు సంబంధించిన వందలాది ప్రకటనలు, సామాన్యులు నేడు ఉద్యమంలో 'ప్రముఖ పాత్ర వహించి బంద్' నిర్వహించటం విశేషం.

పట్టణంలో రిక్షాలు మాత్రం తిరుగుతున్నాయి. రిక్షా డ్రైవర్‌లకు మామూలుగా పోరులకు కూడా యిబ్బంది కలిగించరాదన్న దృష్టితో 'బంద్' నుంచి ఉద్యమకారులు వాటిని మినహాయించారు. నేడు విజయవాడ బంద్ రేపు గుంటూరు బంద్ ఈ రెండుజంటనగరాల మధ్య రాకపోకలకు ప్రధానకారణమైన ఆర్. టి. సి. బస్‌లు, రైలుబండ్లు ఇందు మూలంగా తీవ్ర విఘాతానికి లోనైనాయి.

జాతీయ బ్యాంకులు సహా అన్ని బ్యాంకులు నిన్న తెలవు నేడు బంద్. పట్టణంలో ప్రజా వసతి, ప్రజాసంఘం ఇంకా అనేక ఇతర 'సేవలు' జై జై ఆంధ్ర నినాదాలతో పూరేగింపులు జరిపారు.

సకల వ్యాపారాలు బందై వున్న నగరం ఉద్రిక్తంగా, సంచలనాత్మకంగా. ఉద్యమ బావుటాలు, ప్రత్యేకాంధ్ర నినాదాలు రెపరెపలాడుతూవుండగా కానవస్తున్నది.

నేటి ఉదయం ప్రదర్శకులు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు పోయి, సిబ్బందిని బయటకు వెడలనడిపారు. రైల్వే ఇంజనీరింగ్ కార్యాలయానికి పోయి, లోపలి సిబ్బందిని వెలుపలకు నడిపారు.

నెల్లూరులో పి. వి. ఆనెం బొమ్మలు దగ్ధం

నెల్లూరు, జనవరి 17 : ఇక్కడ ప్రజలు భోగినాడు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, కొత్తగా మంత్రి పదవి స్వీకరించిన ఆనెం వెంకటరెడ్డి దిష్టి బొమ్మలను తగులబెట్టి భోగినంటలు వేసుకున్నారు.

ఇటీవల పోలీసు కాల్పులలో అమాయకుల రక్తం ఏరులైపారగా, ఆ రక్తపు ప్రవాహంగుండా దాటుకుని వెళ్లి శ్రీ వెంకటరెడ్డి మంత్రి పదవి స్వీకరించారని పలువురు విమర్శించారు (స్వ. వి)

ఆకాశవాణి

19-1-1973

శుక్రవారం

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6 00 వందేమాతరం 6 04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వార్యగోష్ఠి 7.15 గాంధిమార్గము 7.25 సంకీర్తనం 7.45 గానసుధ 8.20 పచ్చతోరణం 8 25 వయొలిన్.

మ. 11.45 పాఠశాలలకు 12.05 గానసుధ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 తరుణిమండలి

సా. 5.30 విజయవాడ వరె 6 05 ప్రాంతీయ వార్తలు 6 30 మందారమాల 6 55 నేద్య సమారాధన 4 00 కథానిక 7.45 గీతమాలిక 8 00 నడుస్తున్న చరిత్ర 8.15 వయొలిన్ 9 15 అన్నమాచార్యుల కీర్తనలు 9.30 సంక్షిప్త శబ్ద చిత్రం 10 30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

(217.4 మీటర్లు)

ఉ. 6 30 వందేమాతరం 7.05 కర్ణాటక సంగీతం 7.20 నవ్వుల పువ్వులు 7.30 ఫిల్మిగానే 7.50 రేడియో కళాశాల 8.10 కర్ణాటక సంగీతం 8 25 చిత్రసీమ 9.00 వయొలిన్.

మ. 1.45 వాద్య సంగీత్ 2 00 వయొలిన్ 2.20 ఫిల్మిగానే.

సా. 5.30 సుగం సంగీత్ 5.45 ఫిల్మిగానే 6 10 పాశ్చాత్య సంగీత్ 6.40 చైతన్య స్రవంతి 4 05 లలిత సంగీతం 7 20 కథగీతికి 8.35 సుగం సంగీత్ 9 00 సైరంగ్ 9 30 వయొలిన్ 10.30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 5 55 వందేమాతరం 6 04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధ గేయాలు 7 15 గాంధిమార్గం 7.25 ఎం. ఎల్. వసంతకుమారి 8.20 పచ్చతోరణం 8.25 హైదరాబాద్ వరె

మ. 11.45 పాఠశాలలకు 12.05 వేణువు 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వీణపాడి వంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 తరుణిమండలి.

సా. 5 30 వేణువు 5.55 సుభవసంరం

గిద్దలూరువద్దగూడ్సుఇంజన్లబోల్తా: వేజండ్లవద్ద సర్కార్ ఎక్స్‌ప్రెస్‌కుకొద్దిలోతప్పిన పెద్దముప్పు

18నుంచి సర్కార్ ఎక్స్‌ప్రెస్ రద్దు : గుంటూరు తెనాలిమధ్య ప్యాసింజర్ రైళ్లన్నీ 17నుంచేబంద్

విజయవాడ, జనవరి 17: నేటి ఉదయం మద్రాస్ నుంచి వస్తూవున్న సర్కార్‌ఎక్స్‌ప్రెస్‌కు కొద్దిలో ప్రమాదం తప్పింది. గుంటూరుతెనాలి మధ్య మణిపురం వేజండ్ల చిన్న స్టేషన్‌ల నడుమ కొందరు రైల్వే మార్గంపై ఫిష్‌ప్లేట్లను, డాగ్ స్పైయిక్స్‌ను తొలగించారు. అయితే యీ విషయం 8—30 గంటల ప్రాంతంలో తెలిసేసరికే సర్కార్ వెళ్లిపోయింది. ఇది విద్రోహ చర్యగానే రైల్వే అధికారులు అనుమానిస్తున్నారు.

ఈ సందర్భంగా రేపు అనగా 18 నుంచి మద్రాసు—కాకినాడల నుంచి బయలుదేరే సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తూ రైల్వే అధికారులు ప్రకటించారు.

గూడ్సురైలు ఇంజన్‌ల బోల్తా

విజయవాడకు200కిలోమీటర్‌లదూరంలో గల గిద్దలూరు దిగువమెట్ట అనే స్టేషన్‌ల మధ్య విద్రోహకర చర్యల వలితంగా 2571 నెంబర్ మీటర్‌గేజి గూడ్సురైలు యింజన్‌లు రెండు బోల్తాకొట్టాయి.

ఒక గూడ్సురైలును లాగుతున్న యీ రెండు యింజన్‌లు రైలుబండి ముందునేకదాని తరువాత ఒకటి ఉన్నాయి. రెండూ పడిపోయాయి. సిబ్బంది ఎవ్వరికీ గాయాలు కాలేదని తెలిసింది.

గుంటూరు—తెనాలి రైళ్లు రద్దు

ఈ విద్రోహకర చర్యలు సఫలంగా తిరిగి ప్రకటన జరిగేదాకకు గుంటూరు తెనాలి స్టేషన్‌ల మధ్య ప్యాసింజరు రైళ్లు ఏవీనడవవని రైల్వే అధికారులు ప్రకటించారు.



17 వ తేదీ ఉదయం విజయవాడలో సిపిఎం వర్గ ఊరేగింపు

విద్యా సంవత్సరం రద్దు చేయరాదు

విజయవాడ కళాశాలల అధ్యాపకుల విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 17: విద్యార్థుల సమయాన్ని ఎట్టి ఆటంకం కలుగకుండా విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేయడంలోనూ, సిద్ధపరచడంలోనూ తొందరపడకుండా దిద్దడంలోనూ, పరీక్షా ఫలితాలు త్వరగా ప్రకటించడంలోనూ సర్వ విధాల సహకరించగలమని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ విద్యా సంవత్సరం రద్దు చేయరాదని ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల అధీనతలుకల, విద్యాశాఖ అధికారులకు స్థానిక కళాశాల అధ్యాపకుల సంయుక్త సమావేశం విజ్ఞప్తి చేసింది.

నేటి సాయంత్రం మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగిన ఈ సమావేశానికి అయోలా కళాశాల అధ్యాపకులు శ్రీ రామస్వామి అధ్యక్షత వహించి ఉద్యమం తీరు తెన్నులను సమీక్షించారు.

ఆంధ్ర కళాశాల అధ్యాపక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో కళాశాల అధ్యాపకులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, విజయవాడ కార్యాచరణసమితి కన్వీనరుగా శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు వ్యవహరించడమే దీనికి ప్రత్యక్ష సాక్ష్యమనీ, గుడివాడ కళాశాల అధ్యాపకుల ప్రదర్శనమే ఈ ఆందోళనకు నూతనోత్సాహం కలిగించిందనీ పేర్కొన్నారు.

కాకరపర్తి భావనారాయణ కళాశాల అధ్యాపకులు శ్రీ మహతీశంకర్ ప్రసంగిస్తూ, తమ పిల్లలు ఈ ఏడాది విద్యా సంవత్సరం నష్టపోవలసి వస్తుందేమోనన్న భయాందోళనలు తల్లిదండ్రుల కున్నదనీ, వేసవి సెలవులను కూడా విడనాడి అధ్యాపకులు విద్యార్థులకు బోధన కొనసాగించాలనీ కోరారు.

ఏలూరు గిల్డు హాలులో స్కెచ్చులరీ ప్రొ. వెంకటరత్నం మాట్లాడుతూ అధ్యాపకులు ఉద్యమ లక్ష్యాలను సామాన్య ప్రజానీకంలో ప్రచారం చేయాలనీ, తమ రక్షణల ద్వారా ప్రజలలోనూ తాతగారే జంకలిగించాలనీ అన్నారు.

రాష్ట్రపతి పాలన ఉద్యమ ధ్యేయం రాష్ట్ర ప్రత్యేక రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యమనీ రాష్ట్రపతి పాలన మూడునెలలా పదవులను స్థగించిన మంత్రులకు 'భంగభంగం' వంటిదనీ ఆంధ్ర కళాశాలల అధ్యాపక సంఘం కార్యదర్శి, విజయవాడ కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు పేర్కొన్నారు.

రాష్ట్రపతి పాలన : నేడే ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సారిగా ముఖ్యమంత్రి అయ్యారు.

గవర్నర్ నివేదిక

హైదరాబాద్, జనవరి 17: గవర్నర్ శ్రీఖిండూభాయ్ దేశాయ్ రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తమైనందువల్ల రాష్ట్రపతి పరిపాలన అవసరమని నిన్న కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలుస్తోంది.

గవర్నర్ పంపినది నిన్న రెండవ నివేదిక అంతకు పూర్వం రాష్ట్రంలో పరిస్థితులు సవ్యంగా లేవని, తమ అసంతృప్తిని తెలియజేస్తూ కేంద్రానికి వ్రాశారు. వీరి నివేదిక అందాకే కేంద్ర మంత్రివర్గంలోని రాజకీయ వ్యవహారాల సంఘం రాష్ట్రపతి పరిపాలన ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

విజయవాడ 1 టవున్ పోలీస్ స్టేషన్‌పై పి. జి. బెనర్జీ ప్రభృతులు 17 ఉదయం జై ఆంధ్ర పతాకాన్ని ఎగుర వేశారు.

మంత్రివర్గ రాజీనామా : పి. వి. వివరణ

(1 వ పేజీ తరువాయి)

మీకు చెప్పాల్సింది.

ప్ర: మీరు గట్టిగా వ్యవహరించలేదని, అందువలననే ఈ పరిస్థితి ఏర్పడిందని ఢిల్లీలో అన్నదానికి మీ సమాధానం ఏమిటి ?

స: నా ప్రకటనలోనే అన్ని సమాధానాలు ఉన్నాయి.

ప్ర: రాష్ట్రపతిపాలన కంటే వేరు మార్గం ఏమీ లేదనుకున్నారా ?

స: రాష్ట్రపతి పరిపాలన అవసరమని కేంద్ర నాయకులు అనుకుంటున్నారు. కానీ అది మన తృప్తికాదు. రాష్ట్రపతి తృప్తి పడాలి. ఆయనకు తృప్తి మనకు చాలా ముఖ్యం.

ప్ర: ఢిల్లీలోని ఆంధ్ర ప్రాంత పార్లమెంటు సభ్యులు కేంద్రప్రభుత్వముపై గట్టిగా వత్తిడి తెచ్చినట్లే కదా ?

స: ఎందుకూ ? పేరు పేరునా ? పేరులు ఎందుకు తెస్తారు ? రాష్ట్రపతిపాలన అవసరం అనుకున్నారు. వస్తోంది.

ప్ర: రాజీనామా ఇచ్చాక మీరు ఏమనుకొంటున్నారు ?

స: అదివరకల్లా ఏమనుకుంటున్నానో ఇప్పుడూ అదే అనుకుంటున్నాను.

ప్ర: మీ నాయకత్వంమీద గట్టివిశ్వాసమేనని మీ నాయకత్వము మార్పుడానికి అధిష్టానవర్గం ఈ పని చేసినదని మీరు అనుకుంటున్నారా ?

స: రాష్ట్రపతిపాలన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం అవసరమని రాష్ట్రపతి అనుకొంటున్నందువల్ల అది వస్తోంది.

ప్ర: వ్యవస్థా సంబంధంగా ఏమి చేయబోతున్నారు ?

స: నేను కాంగ్రెసు అధ్యక్షులతో ఆ విషయం మాట్లాడలేదు. ఆ వ్యవహారాలన్నీ ఆయనే చూచుకొంటారు.

ప్ర: ఉన్నతాధికార సంఘాన్ని ఇంకా విస్తరిస్తారుటకదా ?

స: నాకు తెలియదు.

ప్ర: కేంద్ర నాయకులు ఎవరయినా ఆంధ్ర ప్రాంతంలో పర్యటిస్తారా ?

స: నాకు తెలియదు.

ప్ర: గవర్నరుకు సలహాదారులు ఎవరు వస్తారు ? చెబుతారా?

స: నాకు తెలియదు. అది పరిపాలనకు సంబంధించినటువంటి సమస్య. ఆ ఏర్పాటులు వాళ్లు చేసుకుంటారు. గవర్నరు నా రాజీనామాను ఆమోదించారు. రాష్ట్రపతి పాలన గవర్నర్ నివేదిక అందాక వస్తుంది.

ప్ర: మీ రాజీనామాకు దారి తీసిన కారణాలేవో చెబుతారా?

స: అదేమిటయ్యా? రామాయణం అంతా విని. . . ఆ ప్రశ్న వేసిన ఆయన శ్రీ ఆంజనేయులు కదా అని ఒక విలేఖరి ముఖ్యమంత్రికి వెంటనే సూచించగా, అందరూ నవ్వుతుండగా ముఖ్యమంత్రి, ఆంజనేయులు రాముడు సీతకు ఏమవుతాడని అనలేదు కదా అని అన్నారు.

"ఇది అభినవ ఆంజనేయులు కదా" అని ఒక విలేఖరి ముఖ్యమంత్రికి సూచించారు.

ముఖ్యమంత్రికి అభినందన ప్రస్తావనరాగా "రాయండయ్యా, పత్రికలకు జోహార్లు— లమోహమైన జోహార్లు— అరమరికలు లేని సహకారానికి— నాతో సహకరించిన వారందరికీ సర్వులకు నా ధన్యవాదాలు."

ప్ర: ఇప్పుడు మీరు స్వేచ్ఛ పొరుగునుక ఆంధ్ర ప్రాంతానికి పర్యటనకై బయలుదేరుతారా?

స: నేను ఎప్పుడూ స్వేచ్ఛ కలవాడినిగానే వున్నాను. నా స్వేచ్ఛను అరికట్టేవారు ఎవరూ లేరు.

ప్ర: ఇకముందు నుంచి అంతు లేకుండా వచ్చే పోయే జనంయొక్క బాధ మీరు ఇకముందు తప్పుతుంది కాబోలు.

స: జనం వస్తూనే వుంటారు. మా బాధ్యత ఇంకా పెరిగింది. జనం ఇదివరకు వస్తూనే వున్నారు. ఇకముందూ వస్తారు. జనం లేకుండ మనం ఎలా వుంటాము?

హైదరాబాదుకు శ్రీ పి. వి. రాక

మంత్రులతో చర్చలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జనవరి 17 : ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీ నుంచి విమానంలో హైదరాబాద్‌కు వచ్చారు.

విమానాశ్రయంలో వారికి కొత్తమంత్రులు పాతమంత్రులలో కొందరు, శాసనసభ్యులు, కాంగ్రెసు కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ వారు పలువురు స్వాగతమిచ్చారు. కొందరు పుష్పమాలలు సమర్పించారు. ఒకరిద్దరు ఆయనను చేతుల మీద ఎత్తి సమైక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేయగా కొందరు వాటిని అందుకున్నారు. అక్కడ నుంచి ఆయన తిన్నగా ఆనందనిలయానికి కారులో వచ్చేశారు.

అక్కడ నేరి ఉన్న పత్రికా ప్రతినిధులకు సాయంత్రం ఆరుగంటలకు రావలసింగిగా కార్యదర్శి చేత కబురు పెట్టారు.

సాయంత్రం నాలుగు గంటలకు ఆయన తన మంత్రులను కలుసుకుని ఢిల్లీలో జరిగిన సంగతులను గూర్చి వారికి సంక్షిప్తంగా వివరించారు. సాయంత్రం ఆరున్నర గంటలకు గ్రీన్‌లాండ్సులో ప్రభుత్వ అతిథి గృహంలో శాసన సభ్యులకు ఢిల్లీ ఉదంతాన్ని ఎరుక పరచారు.

నేటి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ముఖ్యమంత్రికి ప్రధాన మంత్రిని కలుసుకోవలసిందిగా ఏర్పాటు జరిగింది. ఆ సమయానికి ముఖ్యమంత్రి వెళ్లేసరికి కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశం ప్రారంభమైంది. పదిహేను నిముషాలపాటు ముఖ్యమంత్రి కూడా ఆ సమావేశంలో పాల్గొని వున్నారు. తర్వాత ఆయన బయటకు వచ్చి వేశారు.

కేంద్ర మంత్రి శ్రీ కె. సి. పంత్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అతిథి భవనానికి వచ్చి కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల సంఘ అభిప్రాయ సారాంశాన్ని ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు బయలుదేరే ముందు వారి నోటి వేశారని తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలో ఊరేగింపుకు ఏర్పాట్లు పూర్తి

గుంటూరు, జనవరి 17: రేపు గుంటూరు జిల్లా బంద్ సందర్భంగా పూర్తిగింపుకు సన్నాహాలు పూర్తి అవుతున్నాయి.

పూర్తిగింపుకు రేపుఉదయం 8 గంటలకు గాంధి పార్కునుంచి బయలుదేరి చిలకలూరిపేట, పర్చూరు, చీరాల, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, తెనాలి, దుగ్గిరాల, మంగళగిరి మీదుగా సాయంకాలం గుంటూరు చేరుతారు.

గుంటూరు పట్టణ కార్యాచరణ సమితి, ఆంధ్రప్రజా పరిషత్తు, ఆంధ్ర యూనివర్శిటి గ్రామ శిక్షణ సంఘం, విద్యార్థి కార్యాచరణ సమితి, ఎన్. జి. జి. ఓ. ల సంఘం, బార్ అసోసియేషన్, ఇండియన్ చేంబర్‌ఆఫ్‌కామర్సు ఆంధ్ర యువసేన, ఆంధ్రసేన ఆధ్వర్యాన ఈ పూర్తిగింపు జరుగుతుంది.

క్రియుతులు చేబ్రోలు హనుమయ్య, జి. వి. రత్తయ్య, కాసు వెంగళరెడ్డి, ఎ. గోవిందరావు, రామస్వామిరెడ్డి, వీరాచారి, వై. శివాజి, సాంబశివరావు, జి. కృష్ణ దీనిని నిర్వహిస్తారు.

కలెక్టర్‌కు మహిళల వినతిపత్రం

గుంటూరు వనితా వికాస్ ఆధ్వర్యాన క్రియుతులు నడింపల్లి సుబ్బమ్మ, పి. సుందరమ్మ, ఎన్. రంగనాయకమ్మ నాయకత్వాన సుమారు 500 మంది స్త్రీలు బాలబాలికలతో పూర్తిగింపుగా వెళ్లి కలెక్టరు గారికి వినతిపత్రం సమర్పించారు.

పంచాయతీరాజ్య మేస్త్రీల సమ్మె

గుంటూరుజిల్లా పంచాయతీరాజ్యవర్కర్స్ యూనియన్ మేస్త్రీలు ఈ నెల 8వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారని అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటాచలయ్య తెలియజేస్తున్నారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు ఇది తొలిమెట్టు

మంత్రివర్గం రాజీనామాపై ప్రముఖుల వ్యాఖ్యలు

విజయవాడ, జనవరి 17 : 3 మాసాలుగా ముల్కీ నిబంధనవల్ల ఆంధ్ర ప్రాంతంలో అశాంతిపాలను జరుగుతున్న మహోద్యమాన్ని రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టడంతో కేంద్రం గుర్తించినట్లయింది. ఈ స్థితిని ప్రారంభ దశలోనే గమనించి, ముఖ్యమంత్రి వ్యవహరించవలసినది. కాని అందుకు భిన్నంగా అనేక వికృత చర్యలు జరిపి అనేకమంది నిండు ప్రాణాలు బలిగొన్నారు. కోట్లకొలది ఆస్తినష్టము, శాంతిభద్రతలు కొరవడేటట్లు చేసినారు. చివరి క్షణంలో ఉపప్రధానమంత్రిని, కాంగ్రెసు అధ్యక్షులను, తనకు పరిక్షోభకి సమయము ఇవ్వనలసినదిగా కోరినట్లు ఈనాటి వార్తలవల్ల తెలుస్తున్నది. తాను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉంటూ, మొత్తం తెలుగు జాతి క్షేమంగాక, తెలంగాణాకు మాత్రమే ముఖ్యమంత్రిగా వ్యవహరించారనే విషయం తేటతెల్లమైన తరువాత కూడా పరిక్షోభ సమయం కోరి, కేంద్ర నాయకులను సమ్యపెట్టజూడటం, ఆయన నిజస్వరూపాన్ని బహిర్గతం చేస్తున్నది.

ఇప్పటికైనా కేంద్రప్రభుత్వము సరాసరి ఆంధ్ర ప్రాంతవాసుల యొక్క ఉద్యమ లక్ష్యాన్ని, పవిత్రతను సహేతుకంగా గుర్తించి, ఉభయ ప్రాంతములలో గల, ఆర్థిక సాంఘిక అసమానతల పరిశీలించుటకు తక్షణమే వర్యలు గైకొనవలెను.

ఇందుకు అనుగుణంగా నిర్బంధితులైన నాయకులను విడుదల చేసి, సస్పెన్షన్ చేయబడిన ఉద్యోగుల సస్పెన్షన్ రద్దుపరచి, రాష్ట్రంలో సి. ఆర్. పి., మిలటరీ దళాలను ఉపసంహరించుట ద్వారా, శాంతిని నెలకొనునట్లు జేయవలెను. ఉభయ ప్రాంతాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉన్న పరిష్కారమార్గం, వారివారి మనుగడ సాగించుకుంటూ అభివృద్ధిని సాధించుకొనడానికి రెండు రాష్ట్రాల ఏర్పాటు తప్ప అన్యమార్గము వేరొకటి లేదు.

భారత రిపబ్లిక్‌లో ఏవిధ లేని ముల్కీ పద్ధతి ఈ రాష్ట్రంలో కొనసాగడమే అసహజం. రాష్ట్రాన్ని విభజించడానికి ఈ ఒక్క ప్రజల కారణమే చాలు. రాష్ట్రపతి పాలనపట్ల ఆంధ్రులకు ఒరిగేది ఏమీలేదు. రాష్ట్ర విభజన కార్యక్రమము చేపట్టకపోయినచో, ఆంధ్రప్రజల మనోభావాలను కేంద్రం సరిగా అంచనా వేసినట్లు కాజాలదు. పైపెచ్చు ఆలస్యమైనకొలది, కేంద్ర నాయకత్వంపట్ల ఆంధ్ర ప్రజలకున్న ఆపారమైన విశ్వాసము వమ్ము అయే ప్రమాదం గలదు. కావున విభజనకు సత్వర చర్యలు గైకొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అనుకున్నది జరిగింది

మంగళగిరి, జనవరి 17: శ్రీ పి. వి. నరసింహారావు మంత్రివర్గం రాజీనామా వార్తపై వ్యాఖ్యానిస్తూ అనుకున్నది జరిగింది అని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి కార్యాలయ పర్యవేక్షక కార్యదర్శి శ్రీ ఎం. వి. రామమూర్తి అన్నారు.

శాంతియుత మార్గాల ద్వారా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి చేసేవారికి ఈ వార్త అంత ఆనందదాయకంగా లేదన్నారు. రాష్ట్ర విభజనకు ప్రథమ సోపానంగా మాత్రమే రాష్ట్రపతిపాలన విధింపు ఉపయోగకారి అవుతుందన్నారు.

రాష్ట్రపతిపాలన విధింపు వల్ల వెంటనే ఏమీ జరుగుతుందని ప్రజలు భావించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రధాని ఆంధ్ర ప్రజల మనోభీష్టాన్ని మన్నించకపోతే ఉద్యమాన్ని ఆంధ్ర ప్రజలు కృడనిశ్చయంతో సాగించగలరన్నారు.

ప్రత్యేక ఆంధ్రను ఏర్పాటు చేయాలి

విజయవాడ, జనవరి 17: రాష్ట్రపతి పాలన ప్రత్యేక రాష్ట్రానికి మార్గం కావాలని రాజకీయ చదరంగం కోసం జరిగిన ఉద్యమాన్ని కేంద్రం తప్పుగా అంచనా వేసినట్లు కాగలదని శాసనమండలి సభ్యుడు శ్రీ పాలడుగు వెంకటరావు, ఉయ్యూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాని రామమోహనరావులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రపతిపాలన విధించడంతోపాటు ఆంధ్ర తెలంగాణాలను సంబంధించిన అన్ని విషయాలు నిర్ణయించడానికి ప్రధాని ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రత్యేక ఆంధ్ర సాధనకు ఎన్ని కష్టాలు వచ్చినా సహించడానికి ఆంధ్రులు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రత్యేకాంధ్రను వెంటనే ఏర్పాటుచేయాలని కోరారు. రాజకీయ లబ్ధాల కోసం వేసిన కమిటీలు చెల్లకుండా గవర్నరు ఉత్తర్వు చేయాలన్నారు.

జిల్లా యువజనకాంగ్రెస్ నాయకుని విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 17 : రాష్ట్రపతి పాలన విధించినా తమ నిరవధిక సమ్మెను ఎస్. జి. ఓ. లు కొనసాగించి ప్రత్యేకరాష్ట్ర ఆవిర్భావానికి తోడ్పడవలసిందిగా కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ కొచ్చెర్లకోట వెంకటరామారావు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆంధ్ర ఎస్. జి. ఓ. లను అభినందించారు.

ఎస్. జి. ఓ. ల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచు ప్రజాపక్షపాతి, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కృషి చేయాలని కోరారు.

మాజీ మంత్రి జి. సంజీవరెడ్డి హర్షం

హైదరాబాద్, జనవరి 17 : శ్రీ పి. వి. నరసింహారావు మంత్రివర్గం రాజీనామా చేసినందువల్ల, రాష్ట్రపతిపాలన విధించబడుతున్నందుకు మాజీ కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్ర తెలంగాణా నాయకులు సమావేశమై, ప్రజల అభిమతాన్ని అనుసరించి, సంవత్సరం ఆమోదనీయమైన పరిష్కారాన్ని సాధించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఉద్యమానికై పునరంకితం కావాలి : పి. వి. రాజీనామాపై న్యాయవాదుల ప్రకటన

విజయవాడ, జనవరి 17 : "మంత్రివర్గాన్ని తొలగించిన ఘనత ప్రజలకు చెందినది అని వారిని అభినందిస్తూ విజయవాడ న్యాయవాదుల సంఘం వారు నేడొక తీర్మానములో పేర్కొన్నారు. అయితే యీ చర్య కేవలం మొదటి మెట్టుగా మాత్రమేగా భావించి లక్ష్యసిద్ధికై ప్రజలంతా పునరంకితం కావాలని" న్యాయవాదులు పెచ్చరించినట్లు సంఘ అధ్యక్షులు శ్రీహరి అనంతపద్మనాభశాస్త్రి ఆంధ్రపత్రికప్రతినిధికి తెలిపారు.

"ఆంధ్రలో కాల్పులకు అమాయ్యమైన ప్రజల ప్రాణాలు ఆహుతి కావటానికి కారణమైన పి. వి. మంత్రివర్గాన్ని పదిలింపుకోవటం అనౌచిత్యమైన ఉద్యమం సాగించిన ప్రజలు అభినందనీయులు కాని ప్రత్యేక రాష్ట్రమన్న అసలు లక్ష్యం చేరే వరకు విశ్రమించవద్దని నేడు ఉద్యమానికి పునరంకితం కావాలి" అని న్యాయవాదులు కోరారు.

కృష్ణాజిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. ఎస్. రామకృష్ణ, "శ్రీ పి. వి. పై ఎవ్వరికి వ్యక్తిగత ద్వేషం లేదు. ఆంధ్ర ప్రజలం కోరేది ప్రత్యేక రాష్ట్రమే. అందుకు యిది మొదటిసోపానం మాత్రమే నన్నారు.

ఆంధ్ర న్యాయవాదుల కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీ మోహన్ నేడొక పత్రికా ప్రకటనలో యిలా పేర్కొన్నారు:

"విపరికి నామినేటెడ్ ముఖ్యమంత్రిగా వచ్చిన శ్రీ పి. వి. నరసింహారావు అవసరపు పాలన అంతమైంది. కాని యిది కేవలం విజయానికి తొలిమెట్టు మాత్రమే. అచిత ధైర్యంగా పోరాటం సాగిస్తున్న ఆంధ్రులు తమ పోరాటాన్ని కొనసాగిస్తారు.

ఆయన అదే ప్రకటనలో కేంద్ర ప్రభుత్వానికి కనీసం ప్రజాస్వామ్య ప్రభుత్వం వున్నది. అని చెప్పుకోడానికైనా వీలుగా సి. ఆర్. పి. ని. సైన్యాన్ని ఉపసంహరించాలి అని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రులంతా ప్రత్యేకాంధ్ర సాధనకై పునరంకితం కావాలి. జై ఆంధ్ర పతాకాలను ఎగురవేయని దుకాణాలను, సంస్థలను తకటాలను బాయ్‌కాట్ చేయాలి అని ఆయన పిలుపు నిచ్చారు.

వివరాక్తి దినం : డా. టి. వి. ఎస్. వ్యాఖ్య

విజయవాడ, జనవరి 17 : పొంతానికి శ్రీ పి. వి. నరసింహారావు యొక్క అసమర్థ పాలనమంచి, నిర్దాక్షిణ్య పాలనమంచి విముక్తి లభించింది" అని మాజీ అసెంబ్లీ సభ్యులు, ప్రముఖ కాంగ్రెసు నాయకులు అయిన డాక్టర్ టి.వి.ఎస్. చలపతి రావు మంత్రివర్గం రాజీనామా వార్తపై వ్యాఖ్యానించారు. "ఆంధ్ర ప్రజలకు మాత్రమే కాదు ఈ విడుగర ప్రధానమంత్రికికూడా లభించింది. ఎందుకంటే శ్రీ పి. వి. అనుసరించిన దూరదృష్టి లేని విధానాల కారణంగా ఆమె రాష్ట్రాన్ని ఏక ఖండంగా ఉంచాలన్న పథకాలు విఫలమైనాయి" అని శ్రీ చలపతి రావు పేర్కొన్నారు.

"ముఖ్యమంత్రి ప్రజాస్వామ్య నాయకుడు అయ్యుండికూడా, పి. ఆర్. పి. కాల్పులపై న్యాయవిచారణకు అంగీకరించకపోవటం సహజీయం" అని తన విచారాన్ని వ్యక్తం చేస్తూ గవర్నరుకు "వెంటనే రాష్ట్రంలో జరిగిన ఈ కాల్పులపై న్యాయవిచారణకు ఉత్తర్వులు చేయాలని" ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకాంధ్రకై ప్రజలు చేస్తున్న ఉద్యమం దృష్ట్యా తత్సంబంధం కలవారిలో ఆత్యన్నతాధికార కాంగ్రెసు సంఘంవారు చర్చలు చేయటానికి వీలు కల్పించే నిమిత్తం, అరెస్టు చేయబడిన నాయకులందరినీ విడుదల చేయాలనికూడా ఆయన కోరారు.

చెన్నారెడ్డి ఇంటిపై దాడి : కళాశాల విద్యార్థుల నిరసన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 17: డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నివాసంపై ఇటీవల సమైక్యత వర్గానికి చెందిన కొందరు దుండగులు దాడి చేసినందుకు నిరసనగా స్థానిక బదరుకా కళాశాల విద్యార్థులు నేడు తరగతులకు గైర్హాజరయినట్లు, కళాశాల విద్యార్థి కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ జి. మధుసూదనరెడ్డి తెలియజేశారు.

ఉయ్యూరు, జనవరి 17: ముల్కీ ప్రభుత్వానికి సమ్మెలు నిరాకరించాలనే ప్రత్యేక ఆంధ్ర కార్యాచరణసమితి పిలుపు మనుసరించి సారాయి దుకాణాల పాటదారులు తాము కట్టే ఎక్సైజ్ డ్యూటీని చెల్లించవలదని ఉయ్యూరుసమితి సంయుక్త కార్యాచరణ సమితి నిన్న వారి[illegible] చేసింది

శాసన సభ్యులకు పి. వి. ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

సభ్యులపై పడిందని ముఖ్యమంత్రి పేర్కొనినట్లు తెలుస్తోంది. రాష్ట్ర సమగ్రతకు ఎదురవుతున్న దిక్కారంకరం పెద్దముప్పు రాబోయే సమస్యలు కావలసిందిగా అయిన సమస్యలు సమస్యలు తెలుస్తోంది.

సమావేశం దాదాపు గంటసేపు జరిగింది. ముఖ్యమంత్రి ఒక్కరే ప్రసంగించారు. వర్తమాన రాజకీయ పరిస్థితిని ఆయన సమీక్షించారు.

పంచసూత్రాల పథకం గురించి ప్రజలు కాంగ్రెసు శాసనసభ్యులు సత్ప్రచారం చేయవలసిన అవసరం ఆవశ్యకమైనదని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో పేర్కొనినట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు తాత్కాలిక సంఘం రద్దు అయిన దృష్ట్యా, శాసనసభ్యుల బాధ్యత మరింత పెరిగిందనీ, సంస్థాగత రాష్ట్రసమగ్రతను పటిష్టం చేయడానికి వారు వారి నియోజక వర్గాలకు వెళ్లాలని ముఖ్యమంత్రి కోరినట్లు తెలుస్తోంది.

ఈ సందర్భంలో కాంగ్రెసు ఉన్నతాధికార సంఘం మార్గదర్శకం కావాలని, పంచసూత్ర పథకానికి, రాష్ట్ర సమగ్రతకు మద్దతు వచ్చేట్లు, విస్తృతంగా కృషి చేయాలనీ ముఖ్యమంత్రి హితవు చెప్పినట్లు తెలుస్తోంది.

తారుమారైన ట్రాఫిక్ నియమాలు !

విజయవాడ, జనవరి 17 : ప్రత్యేకాంధ్రకై శాంతియుతంగా సాగే ఉద్యమంలో భాగంగా నేటి సాయంకాలం కన్నిగంటలసేపు విద్యార్థులందోళనకారులు విజయవాడలోనిలో బ్రిడ్జి, అతిరద్దీ అయిన బీసెంట్, ఏలూరు రోడ్లపై "ట్రాఫిక్" నియమాలను "తారుమారు" చేశారు. ఎడమవైపున పోవలెను" అన్న నియమం కుడివైపే పోవలెనుగా వారు క్రియాత్మకంగా మార్చి అమలు చేయించారు. సుమారొక అరు ఫర్లాంగులు ఏలూరు రోడ్డు మీద, రెండు ఫర్లాంగులు బీసెంట్ రోడ్డుమీద పోలీసు ట్రాఫిక్ కానిస్టేబిల్స్‌స్థానాలను యువకులు స్వీకరించారు.

ఏలూరు రోడ్డులో నక్కలరోడ్ కేంద్రం నుంచి బస్‌స్టాండు దాకా రోడ్డు మధ్య యువకులు ఒక గోడలాగా నిలబడి, 'కుడి' ఎడమలను తారుమారు చేసి, అన్ని శకటాలను 'తప్పు త్రోవను' నడిపించారు. ఒక వేళ మాత్రమే ప్రవేశం గల రోడ్లు మీదుగా శకటాలను వెళ్లమన్న విద్యార్థుల విజ్ఞప్తులను పౌరులు, పోలీసులుకూడా ప్రశాంతంగా స్వీకరించి అమలుపరిచారు.

మొదటినుంచీ ఉద్యమకారులకు కీలకమైన ఈ రోడ్డు కూడలికి సంగ్రామ చౌక్ అన్న పేరుపెట్టారు. అక్కడ వందలాది పౌరులు, యువకులు చేరారు. ట్రాఫిక్ అమితంగా ఉండే సాయంకాలం కావడముతో ఈ తారుమారు పద్ధతి ఏ ప్రమాదాలకు దారితీస్తుందోనన్న భయం కొందరిలో కలిగింది. కాని పోలీసు జీపులు, సి. ఆర్. పి. శకటాలు కూడా ఈ "పౌర సహాయ నిరాకరణ"కు ప్రతిగా తిరుగవచ్చులను మాత్రమే సమాధానంగా చెప్పి రోడ్డుకి 'కుడి' వేపు పోవటంతో పరిస్థితి విషమించలేదు. ఈ సమయంలోనే ముఖ్యమంత్రి పదవికి శ్రీ పి. వి. రాజీనామా చేశారన్న వార్త రావటంతో జనంలో హర్షాతిరేకం, కోలాహలం ఇనుమడించాయి.

ఫిబ్రవరి 1 నుంచి మునిసిపల్ ఉపాధ్యాయుల సమ్మె

గంటల పంచాంగం

శ్రీ పరీధావినామ సం. పుష్య శు. పూర్ణిమ

1973 వ సం. జనవరి 18 గురువారం గురు : శు. పూర్ణిమ : రా. 2 58, సూర్యోదయం రా. 11.55, నక్షత్రం: ప. 1.00 మొదలు 2.27 వరకు.

1973వ సం. జనవరి 19 శుక్రవారం శుక్ర : బ. పాడ్యమి : రా. 12.28, పుష్యమి: రా. 10.04, వర్జ్యం: ఉ. 7.18 మొదలు 8 47 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరుకోయిని యొరించిన
నరవర యప్రమేయము తన తువంబునిగు రా
పొరులకు నవి పేయుకునికి
వదాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావినామ సం. పుష్య శు. పూర్ణిమ
గురువారం

కేంద్రం కర్తవ్యం

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇది ఎవరికీ ఆశ్చర్యం కలిగించ గలిగిన నిర్ణయం కాదు. కాని కేవలం ఇటువంటి నిర్ణయం ద్వారా మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రజలని కొంతకాలంగా పీడిస్తున్న సమస్య పరిష్కారం కాదు. ఆంధ్రప్రదేశ్ అవతరించినప్పుడే నాయకులు ఆంధ్ర-తెలంగాణా విడిపోవటానికి దారితీసే ఏర్పాట్లుచేశారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారి మధ్య అనుమానం, భయాలు రగిల్చగలిగే శక్తులని పుష్టిస్తూంచారు. ఈ రాష్ట్రానికి పదమూడు సంవత్సరాలు నిండకముందే తెలంగాణాలో తీవ్రమైన పోర్పాటు ఉద్యమం ఒకటి బయలుదేరింది. అప్పటి ముఖ్యమంత్రి అనుసరించిన విధానాలు ఈ ఉద్యమం మరింత ఉధృతం అవటానికి తోడ్పడ్డాయే కాని ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలమధ్య సమైక్యతా భావం పెరగటానికి ఏమాత్రం తోడ్పడలేదు.

భారతదేశం మొత్తంమీద రాజకీయాలలో ఏర్పడిన కొన్ని పరిణామాల వలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిలో మార్పు వచ్చింది. కొత్త ముఖ్యమంత్రి అన్ని విధాల, పూర్తిగా కేంద్రంలోని కాంగ్రెసు నాయకత్వం యొక్క అనుగ్రహం మీద ఆధారపడిన వ్యక్తి. కొన్ని ఉపాయాల విషయంలో ఆయన స్వతంత్రంగా వ్యవహరించి ఉండవచ్చు గాని ముఖ్యమైన విధానాల విషయంలో మా రాష్ట్రం శ్రీ నరసింహారావు ఫిలి ఆదేశానుసారం ఎలా తమే నడుచుకొంటూ వచ్చారంటే అతిశయోక్తి కాజాలదు.

పోయిన లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణాలో తమకి సంభవించిన అపజయానికి కారణం ఏమిటో తెలుసుకొనటానికి ప్రయత్నించకపోగా కాంగ్రెసు నాయకులు అందరూ ఆంధ్రదేశ్‌లో మూడింట రెండుభాగాల జనాభా గల ఆంధ్రప్రాంతంవారిని "తను" రాష్ట్రంలోనే రెండవతరగతి పౌరులుగా మార్చివేసే "ముల్కీ నిబంధన" అని పార్లమెంటులో బిల్లు ద్వారా అమలుపరిచి వారి గౌరవాభిమానాలని పూర్తిగా పోగొట్టుకున్నారు.

ఆంధ్రప్రాంతం ప్రజలు వింత తీవ్రమైన భయాందోళనలకి లోనైనారో రెండు, మూడు నెలలుగా ఆంధ్రదేశంలో జరిగినదంతా స్పష్టంగా తెలుపుతూనే ఉన్నప్పటికీ కేంద్ర నాయకత్వం కనువిప్పలేకపోయింది. వెల్లువలాగా పొంగివచ్చిన ఒక మహాద్యమాన్ని దమననీతి ద్వారా, ముటా రాజకీయాలద్వారా అరికట్టడానికి ప్రయత్నించింది. గతంలో నాయకులు చేసిన తప్పులన్నీ మళ్లీ జరిగేందుకు వీళ్లు కల్పించింది.

పరిస్థితి చెయ్యి దాటి పోయిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిని తొలగించి కేంద్ర నాయకత్వం ఏమి చెయ్యదలచుకున్నదో జనసామాన్యానికి అంత తేలికగా అర్థంకాదు. కొంత కాలంగా భారతదేశం రాజకీయాలలో ప్రజాస్వామ్యంలో అనుసరించ తగిన విధానాలు పూర్తిగా అనుసరించటం జరుగటం లేదంటే అతిశయోక్తి కాదు. కాని, సర్వజ్ఞుల మనుకునే వారు కూడా ఒకప్పుడు కాకపోతే మరొకప్పుడు అయినా ప్రజాభిప్రాయానికి తలవంచ వలసినదే.

రాష్ట్రపతి పరిపాలన మొదలైన పిదప కేంద్ర నాయకత్వం ఆంధ్ర ప్రజల విజమైన ప్రతినిధులు ఎవరో గుర్తించి వారితో మంతనాలు జరుపాలి. ప్రస్తుతం కారాగృహంలో ఉన్నవారందరినీ విడుదలచెయ్యాలి. పోలీసు కాల్పుల విషయంలో విచారణలు జరిపించాలి. అంతే గాక, ఇటీవల రైల్వేమంత్రి శ్రీ పాయ్ అన్నట్లు, ఉద్యమంలో ఏర్పడిన శిథిలాలని దేనికో స్మారక చిహ్నాలుగా అలాగే వదిలివేయకుండా కేంద్రం సహాయంతో పునరుద్ధరించాలి. బంగ్లాదేశ్‌కి ఇంత సహాయంచేస్తున్న భారతదేశం రాజకీయ విధానాలు వేటికీ ఇటువంటి పునరుద్ధరణ విరుద్ధం కానేరదు.

గ్రామ మునసబుల చే పన్నుల వసూళ్ల నిల్పివేత

విజయవాడ, జనవరి 17: ఆంధ్రరాష్ట్ర గ్రామమునసబుల సంఘ అధ్యక్షులు, పి. అంకమ్మచౌదరి సంయుక్త కార్యదర్శి రాని కి' ఈశ్వరరావు కేంద్ర కార్యవరణ సమితి సభ్యులు ఎమ్. వి. ఆర్. అప్పారావు చౌదర్లు సంయుక్త ప్రకటనలో ఇలా తెలియచేస్తున్నారు.

రాష్ట్ర సంఘ ఆదేశానుసారం, రాష్ట్ర కార్యవరణ సమితి సభ్యులు, కృష్ణాజిల్లా సంఘాధ్యక్షులు, గుడివాడ తాలూకా సంఘ అధ్యక్ష,కార్యదర్శులు, పాలకవర్గం, సంయుక్తముగా, విజయవాడ, గుడివాడ,ఒందరు, అవనిగడ్డ, గన్నవరం, కైకలూరు తాలూకాలలో పర్యటించి, గ్రామ మునసబులు రైతులు, గ్రామ నౌకర్లను కలుసుకొని సహాయ నిరాకరణోద్యమమును వివరించి, కరపత్రములు పంచిపెట్టి, పై తాలూకాలఆఫీసులకు1.1.73 నుండిశిస్తులుపనూళ్లు నిలిపివేయించి,సహాయ నిరాకరణోద్యమంబయంప్రద సౌనర్చినారు.చాల మంది గ్రామ నౌకర్లను రైల్వేలైను కవలా నుంచి విరమింపజేసినారు. రాష్ట్ర ఆఫీసుకు చేరిన సమాచారమును బట్టి, రాజోలు తాలూకా, బాపట్ల, చీరాల, అమలాపురం, నర్సాపురం, నెల్లూరు, తాలూకాలలో కూడా గ్రామమునసబులు శిస్తుల వసూళ్లు ఆపివేసినారు.రాష్ట్రంలోని మిగతా,తాలూకాలలో కూడ తాలూకా సంఘాలు సహాయ నిరాకరణోద్యమ [illegible] శిస్తుల వసూళ్లన. ఆపివేయుచున్నారు. సహాయ నిరాకరణోద్యమంలో తోడ్పడిన, గ్రామమునసబు సోదరులను, గ్రామ నౌకర్లను అభినందిస్తూ రైతులకు ధన్యవాదాలర్పిస్తూ అమరవీరుల ఆశయ సిద్ధియైన ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడే వరకు మన రాష్ట్ర మహాజనసభ తీసుకున్న ప్రతిజ్ఞను నెరవేర్చవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

---- o ----

విజయవాడలో వివిధ సంస్థల ప్రదర్శనలు

విజయవాడ, జనవరి 17 :

నత్యనారాయణపురం వెహ్లాచాక్,(వుండ్) కల్చరల్ 'సెంటర్' యింకా ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమ మండలి ఆధ్వర్యాన కొన్ని వందల మంది వూరేగింపు జరిపారు. గాంధి నగరం బిసెంటురోడ్డు మీదుగా వూరేగింపు కలెక్టర్‌ఆఫీసుచేరుకున్నది.ఈ ఉద్యమకారులు, కలెక్టర్ ఆఫీసువద్ద 3వ నెంబర్ 5వ నెంబర్ పోలీసు స్టేషన్‌లపైన జైఆంధ్ర పతాకము ఎగురవేశారని కార్యకర్త శ్రీ డి. ఆర్. ఎస్. ప్రసాద్ పేర్కొన్నారు.

సూర్యారావుపేటలో విజయసారథిఫిలిం మానేజరు శ్రీ కె. ఎ. నత్యనారాయణ జైఆంధ్ర పతాకం ఎగురవేశారు. మిఠాయిలు పంచారు.

ద్వితీయ సర్గ

'ససాగరి మనాధృష్య
మతిక్రమ్య మహాబలః
త్రికూట శిఖరే లంకాం
స్థితాం స్వస్థో దదర్శహ' 1

మహాబలుడైన హనుమానుడు ఎవరికీ తేరిచూడరానికేనా సాధ్యంకాని సముద్రాన్ని సుఖంగా దాటి త్రికూట పర్వతం శిఖరం మీద వున్న లంకానగరాన్ని చూశాడు. (వాయువునకు 'మహాబలుడు' అనే పేరొకటి వున్నది. తండ్రిని పోలి హనుమంతుడు కూడా మహాబలుడు. కనకనే దాట శక్యం కాని సముద్రాన్ని అనాయాసంగా దాట గలిగినాడు.)

తతః పాదపముత్క్షిప్య
పుష్పవర్షేణ వీర్యవాన్
అభివృష్టః స్థితస్తత్ర
బభౌ పుష్పమయో యథా 2

తరువాత చెట్ల నుంచి జలజల రాలిన పూలవానలో మునిగిన ఆ పరాక్రమశాలి పువ్వులతో నృష్టించిన వానరము లాగా వున్నాడు.

యోజనానాం శతం శ్రీమాన్
తీర్త్వా వ్యుత్క్రమ విక్రమః
అనిశ్వసన్ కపిస్తత్ర
నగ్లాని మధిగచ్ఛతి 3

పాటిలేని పరాక్రమ సంపదకల వాడు కనక ఆ మహానుభావుడు నూరు యోజనాలు దాటినా నిట్టూర్చైనా వదలక క్రమ అంటే యేమిటో తెలియక సుఖంగా వున్నాడు.

శతాన్యహం యోజనానాం
క్రమేయం సుబహూన్యపి
కింపున స్సాగరస్యాంతం
సంఖ్యాతం శతయోజనమ్ 4

వేనవేల యోజనాల దూరమైనా దాటగల నాకు ఈ నూరుయోజనాలు దాటడం ఒక లెక్కా అని అనుకున్నాడు. (ఆయన ఆత్మ విశ్వాసం అలాటిది. ఆత్మ విశ్వాసం లేనివాడు ఆడుగు ముందుకి వెయ్యలేడు. ఏవని కైనా ఆత్మ విశ్వాసం ముఖ్యం.)

సతు వీర్యవతాం శ్రేష్ఠః
ప్లవతా మవిచోత్తమః
జగామ వేగవాన్ లంకాం
లంఘయిత్వా మహో దధిమ్ 5

సర్వాక్రమం కలవారిలోనూ, దాటేవారిలోనూ ఉత్తమోత్తముడైన వాయునందనుడు మహా వేగంతో సముద్రాన్ని దాటి సుఖంగా లంకకి చేరుకున్నాడు.

కాద్వలానిచ నీలాని
గంధవంతి వనానిచ
గండవంతి చ మధ్యేన
జగామ సగవంతిచ 6

తన వాతి మారుతి నల్లని వచ్చిక బయళ్లు సువాసనలు వెదజల్లే తోటలు పెద్ద పెద్దరాళ్లు, చిన్న చిన్న గుట్టలూ దాటి వెళ్లాడు.

(సశేషం)

శ్రీమద్రామాయణము
సుందరకాండ
శ్రీయామిజాల పద్మనాభ స్వామిజీ

1970 డిసెంబరు 13 తేదీన ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి శాసనసభలో చేసిన ప్రకటన

మల్కీంకోర్టు తీర్పు దృష్ట్యా 1969 నుంచి పబ్లిక్ ఎంప్లాయిమెంటు నియామాలని క్రింద పేర్కొన్న ప్రకారం, తెలంగాణా ప్రాంతంలోగాని లేక ఉమ్మడి కార్యాలయాల్లోగాని ఉద్యోగ నియామకాల విషయంలో నివాసార్హతను అమలు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యం కావడంలేదు. అందువల్ల, రాజ్యాంగానికి భంగం కలిగించకుండా, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ ప్రత్యామ్నాయ చర్యలను పరిశీలించవలసి వచ్చింది. ఈ సందర్భంలోనే గ్రూప్ 4 నర్సీసులను అంటే మినిస్టీరియల్ నర్సీసులకు రిక్రూట్మెంటును వికేంద్రీకరణ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించేసింది. అంతే కాకుండా, భారత ప్రభుత్వ పబ్లిక్ నర్సీసు కేడర్ల ప్రాంతీయీకరణకు కూడా ప్రభుత్వం పూనుకొంది. నర్సీసుల సమీకరణ, ఉమ్మడి గ్రేడింగ్ జాబితాకు సంబంధించి వివిధ శాఖలు ఎదుర్కొంటున్న జటిలమైన సమస్యల పరిష్కారానికి ఈ చర్య దోహదకారి కాగలదు.

ప్రభుత్వోద్యోగాలలో నియామకం కొరకు 15 సంవత్సరాల నివాసార్హత ఉండాలి అన్న నిబంధనకు సంబంధించినంతవరకు, రాజ్యాంగం ఆమోదించిన రాజ్యపూర్వం, హైదరాబాద్‌లో ప్రభుత్వోద్యోగులకు ముల్కీ నిబంధనలు రాష్ట్రపతి తెలంగాణా ప్రాంతంలో కొనసాగడం చట్టసమ్మతమైనవనిఆంధ్రప్రదేశ్ హైకోర్టు పుల్ బెంచి ఇటీవల వచ్చిన నెం. 470. 318 మున్నగు రిట్ పిటిషన్ల విషయంలో తీర్పు ఇచ్చింది.

తెలంగాణాలో ఉద్యోగావకాశాలకు ప్రాంతం ప్రజలకు లభించే విధంగా తగిన రక్షణలు కల్పించడం మొదటినుంచీ ప్రభుత్వలక్ష్యమై వున్నదనే విషయం గమనించాలి. ఈ విషయంలో హైకోర్టు ఇటీవల ఇచ్చినతీర్పును పాటించడం ప్రభుత్వ ఆశయమై వుంది.

హైకోర్టు తీర్పును అమలు పరచడం వల్ల గజిటెడ్ నర్సీసులతోపాటు కొన్ని వర్గాల నర్సీసులను ప్రాంతీయీకరణ చేయడం మున్నగు పరిపాలన సంబంధమైన మార్పులు/చేయడం అవసరమవుతుంది. అలా కాకుండా, జంటనగరాలలో వున్న సచివాలయం, ఇతర శాఖాధిపతుల ఉమ్మడి కార్యాలయాలలో ఉద్యోగాలను నివాసార్హతకు సంబంధించిన నియమావళి నుంచి కొన్ని మినహాయింపులు చేయడం కూడ అవసరం. ఈ అంశాలన్నీ సంబంధించిన వారందరితో సంప్రదించి పరిశీలించడం జరుగుతున్నది.

నర్సీసుకేడర్ల ప్రాంతీయీకరణ ప్రతిపాదనల గురించి ఫ్రాన్స్‌లో ఉభయ ప్రాంతాలకు చెందిన వివిధ నర్సీసు సంస్థలతో ప్రభుత్వం సంప్రదింపులు జరిపింది. ఆ సంస్థలు ఈ ప్రతిపాదనకు సుముఖంగా వున్నాయని చెప్పడానికి పార్టీనున్నాయి.

ఈ ప్రతిపాదనలకుతుది స్వరూపం ఇచ్చే బప్పుడు, ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు రక్షణ కల్పించే విషయంలో అవసరమైన సందర్భాలలో మూవర్ న్యూమరరీ పదవుల సృష్టించాలని నర్సీసు సంస్థలు చేసిన కొన్ని సూచనలు దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. నేడు పైన సూచించిన శీర్షికలలో తగిన చర్యలు తీసుకోవడానికి మేము సంకల్పించాము.

(సశేషం)

ముల్కీ నిబంధనలు: వాటి పుట్టుపూర్వోత్తరాలు ఆ తరువాత పరిస్థితి

మజ్జి తులసీదాసు

రాష్ట్రదీక్ష

ప్రాంతీయ సంఘంలు ప్రత్యేక బడ్జెట్టు
బేధభావము నెట్లు పెంచకుండు
నాంధ్రులన్ ద్వేషించి యువమామవరగ
పైని జీవించుట సాధ్యమగునె
హైదరాబాద్‌లో పాక్కులే శేషప్ప
నవ్వోట నవియేమి యాంధ్రులకును
ముల్కీ చట్టములోన మోజాకొందరకొండ
నేక రాష్ట్రములో నిముడు పెట్టు
కంత శెరుగని యుమ్మడికావురంబు
నొకతుల్యంబు వర్షసౌఖ్యభరంబు
పొరవు కలిగిన వయ్యది నరక సమము
మిత్రభావన విడిపోన మేలుగాదె
నినుపీడిన్ విపారించెడిన్ ముదమునన్

పీరాంధ్ర జెండాలనే,
జనసందోహ మహోత్సవాన మదిగో
జైయాంధ్ర జేజేలతో
మన మేధావులు, బాలలున్ వితరణా
త్మత్యాగ దీక్షాత్ములై
యనుమోదంబున మధ్యమించిరిడె, త
ధ్యంబాంధ్ర రాష్ట్రంబిలికన్
చెదలవాడ లక్ష్మీనరసింహారావు
రుద్రవరం ఒంగోలు జిల్లా.

సాధ్యమా?

ఆర్యా !

ఈ నాటి ముల్కీ వ్యతిరేకోద్యమం అగ్నితో సమానంగా ఉన్నది. అగ్నిని ఆరిచి వేయడం ఎవరికి సాధ్యంగాదు. అగ్ని తుల్యమయిన యీ ఉద్యమాన్ని యింకను పోలీసదళాలతో ఆరిచి వేయాలనే యుద్దేశం ఆశ్చర్యాన్ని కలుగ జేస్తున్నది. ఇది దూరదృష్టితో చేసే పనిగాదు.

ఆలస్యమయిన కొంది పరిస్థితులు తారుమారగుచున్నవి. కనుక వెంటనే యాంధ్ర రాష్ట్రాన్ని విభజించడమే శ్రేయస్కరం. పరిష్కారానికి సులువయిన మార్గం.

పామర్రు. కోగంటి మల్లికార్జునరావు.

ప్రవాసాంధ్రులు

ఆర్యా!11—1—73ఆంధ్రపత్రిక దిన పత్రిక లేఖలు శీర్షికలో హైదరాబాద్ నుంచి సోదరులు పి. చంద్రశేఖర్, సుకుమార్, కరుణాకర్‌లు వ్రాసిన లేఖచూచి ఇది ప్రాయకుండా ఉండలేక పోతున్నాను. "ప్రత్యేక ఆంధ్రకొరకు ప్రతి ఆంధ్రుడు అంతో ఇంతో పాటుపడవలసిన సమయమిది. అట్లు చేయనివారు సంఘ విద్రోహులు, నైతికపతనులు' అని వ్రాసినారు. ఇది మమ్మాటికి నిజమే. కానీ బ్రతుకుతెరువు కోసము ఆంధ్రవదలి పొరుగు రాష్ట్రాలలో నున్న మాబోటి సోదరులను అర్థము చేసుకుంటారని ఆశిస్తున్నాను."ప్రత్యేకఆంధ్ర ఉద్యమములో మాబోటి సోదరులు పాల్గొన లేక పోతున్నందుకు" మన్నించవలసినదిగా మన పరా కోరుకుంటున్నాను. తప్పక ఈ లేటరు ప్రచురించి మాబోటివారల కష్టసుఖాలు 3 కోట్ల ఆంధ్రులకు అందివ్వవలసినదిగా లేక ఉద్యమం సమయములో అప్పటి కోరుతున్నాను. "జై ఆంధ్ర".

మాధవ్ కెపిసిటెలర్స్
కుర్దా జి. ఎస్. ఆర్. కె. ప్రసాద్,
బొంబాయి—70ఎ.ఎస్

మనవి

ఆర్యా!10—1—1973 పత్రికలో శ్రీ కాళహస్తి శివరామ్ తిరుపతి గారు వ్రాసిన లేఖను చదివి మిగులు విచారించితిని. వారు శ్రీమతి ఇందిరాగాంధిని, మన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారిని తమ పాండిత్య విశేషముతో దూషించినారు. ఒకచోట "తెగ తెగలో చేరుతూంది గనుక చేరిపోయినాడు" అని వ్రాసినారు. ఈ వాక్యము యొక్క అర్థం ఈ లేఖను తదిచిన వారందరికి సులభముగా తెలియగలదు. శివరామ్‌గారు ఏమైనా వాయువుగదా అనిఒక సమస్యను కులతత్వంలో ముడివేయడం ఎంతమాత్రమును తగదు. శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ పి. వి. నరసింహారావు ఒకే కులములో జన్మించి యుండవచ్చును. అంతమాత్రంచేతనే వారి అభిప్రాయము తొక్కుటుతాయా !

ఇకముందైనా ఇలాంటి లేఖలు వ్రాయవద్దని శివరామ్‌గారికి మనవి చేస్తున్నాను.

కాశీపట్నం కామేశ్వరరావుపంతులు.
2—16 గ్రాండ్‌పేట, గుంటూరు

శాసనసభ్యుల కర్తవ్యం

ఆర్యా!తిరుపతి,హైదరాబాద్‌లోజరిగినకాంగ్రెసు శాసన సభ్యుల సమావేశాల వలన,శాసన సభ్యులలో అధిక సంఖ్యాకులు,ఆంధ్ర—తెలంగాణా రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు స్పష్టమైనది.

ప్రస్తుత ముఖ్యమంత్రి వంటి విశ్వాస పాత్రుడైన వ్యక్తి, క్రొత్తగా ఏర్పడే రెండు రాష్ట్రాలలో దేనిలోను ముఖ్యమంత్రిగా రాబోడు. ఆ భయం వలనే ఇందిరాగాంధి రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తున్నది.

అందువలన, ఇంకను ఇందిరాగాంధి అనుమతి కొరకు ఎదురు చూడక, శాసన సభను సమావేశపరచి, తమంతట తామే రెండు రాష్ట్రాలుగా ఏర్పడుటకు తీర్మానించుకొని, అందుకు తగినవిధాల్లో శాసనసభ్యులుచేయాలి.

ఆంధ్ర, తెలంగాణా ప్రజలు ఇప్పుడూ ఎప్పుడూ సోదరులే. తమ స్వార్థం కోసం వీరిని బలిచేస్తున్న కేంద్ర నాయకత్వంపైనే వీరికి పగ, ద్వేషం.

జి.స్వతంత్రపార్టీ బలిజేపల్లి నారాయణరావు
కార్యదర్శి, ఖమ్మం.

గొల్లపూడి పోస్టు, వయా పైర

శాస్తి

ఆర్యా, డి. యం. కె. పార్టీ హిందీ వ్యతిరేక ఉద్యమం సమయములో అప్పటి (ప్రస్తుతపు) కేంద్ర మంత్రి శ్రీ మబ్రమణ్యం తమిళ ప్రజల పక్షాన రాజీనామా చేసి అందరిచేత మన్ననల పొందినారు. మన ఆంధ్ర మంత్రులు రాజీనామా చేస్తే, దానిని ప్రాంతీయ దురభిమానము క్రింద ప్రచారము చేస్తున్నారు.

"అమ్మ"కు గుడ్డిగా వోటు చేసినందుకు ఆంధ్ర ప్రజలకు ఈ శాస్తి జరుగవలసినదే. మనము తమిళులను చూచి యిక మీదటనైనా జాగ్రత్తగా వోటు చేయవలెను.

495, తి. హై. రోడ్డు, డి. గోపినాథ్
మదరాసు—21.

అపశృతులు

పడ్డాయిదివరకే
పగుళ్ల జాడలు
కరుడుగట్టిన
మన్నితవు వెదనిండా!
ఎదనిండా
కలయవడ్డ
పగుళ్ల జాడలు
వీలిపోయాయి
లోపలి లోతులకి!!
అట్టడుక్కీ వీలిన వీలికలు
అతికమంటే, మళ్లా,
అతికమన్నాయి!!!

బి—బి 410, మాతృశ్రీ
కర్నూలు—2.

శ్రీ నీలం సంజీవరెడ్డి దౌత్యం ఇపుడా?

ఆర్యా, గత రెండు మాసముల నుండి ఆంధ్రలో ప్రత్యేక రాష్ట్రము కొరకు బ్రహ్మాండమయిన ఉద్యమము సాగుతున్నది. ఎందరో అమాయకులు సి. ఆర్. పి. తుపాకి గుండ్లకు బలి అయినారు. దయార్ద్ర హృదయము గల ప్రతి వ్యక్తి కండించినాడు. శ్రీ రెడ్డిగారు తనక్షేమి పట్టనట్లు, మిన్నకుండి, అనంతపురములో తమ స్వంత బావమరది శ్రీ తరిమెల కృష్ణారెడ్డిగారి కుమారుడు పోలీసు కాల్పులలో అసువాతి అయినాడని మనస్సు మారినట్లున్నది. గత రెండు మూడు రోజులుగా నెల్లూరు పట్టణములో పి. ఆర్. పి. జరిపిన రక్షణ కాండ పూర్తి వివరములు తెలిసిన మన పి. వి. కంటే జనరల్ టక్కాఖాన్ ఎప్పో రెట్లు మేలనిపించగలడు. శ్రీ రెడ్డిగారు పుద్యమము ప్రారంభముననే రాయబారములు నల్పియుండిన అమూల్యములైన ప్రాణములను రక్షించి యుండెడివారు. ఇపుడు సమైక్యత అనే నినాదము అర్థం లేనిది. ఇంతమంది చేసిన త్యాగము బూడిదలో పోసిన పన్నీరగును, ప్రత్యేక రాష్ట్రం మినహా మరెట్టి రాయబారములకు ఆంధ్రులు సిద్ధముగా లేదనియు, ఉద్యమము మరింత దీక్షతో సాగునని శ్రీ రెడ్డిగారు గ్రహింతురు గాక.

(నెల్లూరుజిల్లా) ఆర్. కె. ప్రసాదరావు,
వెంకటగిరి టవున్ కార్యావరణసమితి

"ఎం. ఎల్. ఏ.ల అయోమయ స్థితి"

ఈ శీర్షిక క్రింద ఆంధ్రపత్రిక ది. 29—12—72 న రాసిన విషయం ఏమాత్రం నిజం ? మేము మా కుటుంబ సభ్యులు హైదరాబాదు నుండి (ఇంచుమించు ఏనిధమైన రక్షణా లేకుండా) (స్ట్రీలం) మన ఆంధ్ర ప్రాంతమునకు ఈ గొడవలలో అయిదు, ఆరు మార్లు ప్రయాణం చేసితిమి. దారిలో ఆందోళనకారులు మమ్మలను ఏవిధమైన అవాంచనీయమైనటువంటి ఇబ్బందులూ పెట్టలేదు. అప్పటికి గూడ మన ఆంధ్ర ఎం. ఎల్. ఏ. లు ఈ విధమైన ప్రకటనలు చేయడం ధర్మం కాదు. ఎంతో మంది అమాయకప్రజలు వారిని నమ్మి "ప్రత్యేక ఆంధ్ర" ఆందోళన పేరిట ప్రభుత్వపు నిరంకుశత్వానికి గురి అవుతున్నారు. వెంటనే మన ప్రతినిధులు వారివారి ప్రాంతాలకు వెళ్లి వారి వారి ప్రజలను కాపాడుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

(హైదరాబాదు) శ్రీమతి పిరుపూడి తారా మబ్బారాయుడు.

వైద్యులకు విజ్ఞప్తి

ఆర్య వైద్యులారా, ప్రతిపట్టణ గ్రామాలలో మన వైద్యుల సంఖ్య చాలా వరకు వ్యాపించినది. ఇంతవరకు మనము ఎక్కడ 'జై ఆంధ్ర' నమ్మిన బలపరచ లేదు. కారణం తెలియుట లేదు. ముఖ్యమైన వైద్య వాయకులుమందంజేయుట లేదనితెలుస్తుంది. కనుక త్వరలోనే వైద్య ప్రముఖులు విజయవాడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు విశాఖపట్నం, తదితర ప్రాంతములయందు సభలు ఏర్పరచి 'జై ఆంధ్ర'కు తోడ్పడవలసిందిగా కోరుచున్నాను.

వైద్యశ్రీ మర్రి పూడి జాంయ్య,
'వైద్యనిదాన్',
తిమ్మ సముద్రం (పోస్టు)
ఒంగోలు జిల్లా

లేఖలలో అంశాలు

ముల్కీ నిబంధనలని గురించి సుప్రీంకోర్టు ఇటీవల యిచ్చిన తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితుల మీద పాటకులు వ్రాస్తున్న ఉత్తరాలన్నిటిని యథాతథంగా వేయలేము కనుక వీలయినన్ని సంబంధించిన నియమావళి నుంచి కొన్ని మినహాయింపులు చేయడం కూడ అవసరం. ఈ అంశాలన్నీ సంబంధించిన వారందరితో సంప్రదించి పరిశీలించడం జరుగుతున్నది.

నర్సీసుకేడర్ల ప్రాంతీయీకరణ ప్రతిపాదనల గురించి ఫ్రాన్స్‌లో ఉభయ ప్రాంతాలకు చెందిన వివిధ నర్సీసు సంస్థలతో ప్రభుత్వం సంప్రదింపులు జరిపింది. ఆ సంస్థలు ఈ ప్రతిపాదనకు సుముఖంగా వున్నాయని చెప్పడానికి పార్టీనున్నాయి.

ఈ ప్రతిపాదనలకుతుది స్వరూపం ఇచ్చేటప్పుడు, ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు రక్షణ కల్పించే విషయంలో అవసరమైన సందర్భాలలో మూవర్ న్యూమరరీ పదవుల సృష్టించాలని నర్సీసు సంస్థలు చేసిన కొన్ని సూచనలు దృష్టిలో పెట్టుకోవడం జరుగుతుంది. నేడు పైన సూచించిన శీర్షికలలో తగిన చర్యలు తీసుకోవడానికి మేము సంకల్పించాము.

(సశేషం)

దినఫలం

నూతన వ్యవహారాలకు

జనవరి 18 గురువారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 19 శుక్రవారంమంచిది.

18 1-1973 గురువారం

శ. సం 1894 పుష్య మాసం 28

ప్రయాణాలకు

జనవరి 18 గురువారం తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది. సిద్ధయోగం మంచిది 19 శుక్రవారం తిథి మంచిది. నక్షత్రం మంచిది. (ఉత్పాతయోగం మంచిది కాదు)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

మేషం:- అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో మిత్రులకు సహాయం చేస్తారు. సంతోషకరమైన వార్తలను వింటారు. అశ్వినీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం:- మీకు ముమ్మందు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్యకారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం:- వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం:- అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

సింహం:- ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. సహవాసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. మఘా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య:- మీ కంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఉత్తర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తులా:- వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. విశాఖ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృశ్చికం:- ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు. సహవాసముతో కూడిన వ్యవహారాల్లో జాక్యం చేసికోవడం తగదు. అనవసరమైన వ్యయం చేస్తారు. జ్యేష్ఠ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

ధనుస్సు:- ఏ వ్యవహారంలోనైనా చేజిక్కిన ధనితంతో సంతృప్తి పొందడం మంచిది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. మూలానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం:- వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఏ వ్యవహారంలోనూ యితరుల మీద ఆధారపడడం తగదు. ధైర్యకార్యాలు నెరవేరతాయి. ధనిష్ఠా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం:- వ

గోల్డెన్ టుబాకో కంపెనీ లిమిటెడ్

1972 డిసెంబరు 28 వ తేదీనాడు జరుపబడిన కంపెనీ పదునేడవ వార్షిక సర్వ సాధారణ సమావేశము నందు యీ కంపెనీ ఛేర్మెన్ శ్రీ చక్రభుజ్ నర్మిగారి యొక్క ఉపన్యాసము.

మరోశయులారా!

ఈ కంపెనీ పదునేడవ వార్షిక సర్వ సభ్య సమావేశమునకు మిమ్ము నేను ఆదరపూర్వకంగా ఆహ్వానిస్తూ, నేను 1972 జనవరి యందు జారీచేసిన పబ్లిక్ యిష్యూకు మీరందరు వెనువెంటనే కంపెనీ షేర్ కాపిటల్ నకు తందాలువేసి, సదరు పబ్లిక్ యిష్యూ విజయవంతం చేసినందులకు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తరఫున నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కంపెనీ నిర్మింపబడిన ఆదర్శములను మరియు అది అనుసరించే విధానములను మీరు ఆమోదించి చందాలు వేశారని నేను భావిస్తున్నాను. మా ఆదర్శము సంపూర్ణ స్వశక్తి. ఈ విషయములో యీ మన గొప్ప దేశము నకు చెందిన ప్రజలందరు ప్రముఖమైన పాత్ర నిర్వహించవలసియున్నది. జీవితములో స్వశక్తి పెంపొందించుకొన్నప్పుడే జాతికి ఆత్మ విశ్వాసము పెంపొంది, ప్రపంచ దేశములలో ఆత్మ గౌరవముగల ప్రజలుగా గణుతి కెక్కగలము.

1972 జూన్ 30 వ తేదీతో అంతమైన యేడాదికి మీకు స్టేటుమెంటు ఆఫ్ అకౌంట్సున్నూ మరియు వానిపై డైరెక్టర్ల రిపోర్టున్ను తగినంత వ్యవధికై ముందుగానే పంపబడియున్నవి. కాబట్టి మీరందరు వానిని చదివియున్నట్లే భావించెదను.

ఆర్థిక యిక్కట్టు :

ఆర్థిక పరిస్థితులు మిక్కిలి మందముగా నున్నట్లు కనుపడుచున్న సమయమునందు మనము సమావేశము అగుచున్నాము. అయితే యిట్టి ప్రతికూలపరిస్థితులు జీవితచక్రములో ఒక భాగము మాత్రమే అనే దృఢమైన నమ్మకముగల ఆశాజీవులుగా నే నొకడను. ప్రతికూల పరిస్థితులు తరచు మనిషిలోని ఉత్తమ శక్తిని ప్రత్యక్షపరచేస్తుంది.

మన విదేశీ మారకపు ద్రవ్యాధారములందు మిక్కిలి గడ్డు పరిస్థితి మనము యెదుర్కొనవలసి యున్నది. ఈ పరిస్థితి వచ్చేందుకు అనేక కారణాలు గలవు. అందులో ముఖ్యమైనవి :

(అ) గత యేడాది యుద్ధావసానరూపు పరిస్థితులు.

(ఆ) ఈ యేడాది సకాలపు వర్షాలు లేనందువలన విదేశాలనుండి అనేక ధాన్యాలు దిగుమతి చేసికొనవలసివచ్చిన అవసరం.

(ఇ) మన దేశమునందు పనిచేస్తున్న విదేశీ కంపెనీలు తమ దేశాలకు పంపే డబ్బు మిక్కిలి అధికంగా పెరగడము మరియు ఆ యేడాది కా యేడాది యీ బాధ్యత అంతకంతకు పెరిగిపోవడము.

ఈ సందర్భములో విదేశీ సహాయము యొక్క అవసరము, బహు జాతుల కంపెనీలు పని చేయడము, మరియు నిజమైన వ్యక్తిత్వ సాధించేందుకై మన కార్యక్రమములను అమలు పరచుటలో మన భవిష్యత్తు ఇన్నీ విధాల ఒకదానిపై యొకటి ఆధారపడియున్నవే అనే సమస్యల విషయము నేను ప్రస్తావించవలసియున్నాను. ఇవన్నీ కూడా మన పరిశ్రమకు ఎంతో ముఖ్యమైన విషయములు. అందుచేత మన కంపెనీ యెలాంటి పరిస్థితులందు పని చేయుచున్నదో మీకు తెలియజేయడం అవసరమని నేను తలుస్తున్నాను.

విదేశీ సాంకేతిక సహాయము — ఎక్కడ? దాని విలువ యెంత?

ఏ దేశమునకైనాసరే, అభివృద్ధి చెందిన స్థితిని లేక అభివృద్ధి తక్కువదైనా, ఒంటరిగా వుండడము ఎంతమాత్రము సాధ్యంగాని విషయం.సాంఘిక సాంస్కృతిక,ఆర్థిక,శాస్త్రీయ, రాజకీయమువంటి తదితర వివిధ రంగములందు యితర దేశములతో కలిసి కట్టుగా పని చేయడము నేటి వ్యవస్థతో అనుసరించదగిన విధానము. అయితే విదేశీపెంతమైన దేశము యెల్లప్పుడు యిట్టి సాంకేతిక సహకారమును తమ జాతియ లాభములకు ప్రాధాన్యమిచ్చే షరతులమీద రూపొందిస్తుంది. అభివృద్ధి చెందిన దేశములనుండి అభివృద్ధి చెందుతున్న దేశము సాంకేతిక సహకారమును పొంది, త్వరితగతిని అభివృద్ధిని తరచు సాధిస్తుంది. ఇలాంటి సమయములో యిట్టి అభివృద్ధిలోనున్న దేశము తన ప్రగతికి స్వశక్తిపై ఆధారపడునట్లు తన ఆర్థికాభివృద్ధిని సాధించుటకే ప్రయత్నించుచుండును.

ఇట్టి సమయములో మనలను మరొక సమస్య యెదుర్కొనగలదు. అది యేదంటే మనము ఖచ్చితముగా యెక్కడ, మరియు యెట్టి విలువకు విదేశీ సహకారమును అర్థించవలెను, మరియు ఉపయోగించుకొనవలెను ప్రశ్న ప్రధానమైన సమస్య. మన ప్రభుత్వమువారియొక్క విధానము,ప్రధానమైన లేక ప్రథమ స్థానం పొందదగిన సెక్టర్లలోమాత్రం విదేశీ సాంకేతిక సహకారము, అర్థికమునుగా మరియు సాంకేతికమునుగా పొందుటకు అనుమతించడము. మరియు మన దేశములో లభించని సాంకేతిక సహాయమును పొందుటకు కూడా అనుమతింపబడును. అయితే దురదృష్టవశాత్తు యీ విషయములో కొంత ముందు వెనుకలు జరిగినవి. అందుచేత అనవసరమైన రంగము లందున్ను మరియు జాతియ అర్థిక క్షేమములకు భంగకరమైన రంగములందు కూడా యీ విదేశీ సాంకేతిక సహాయము చొచ్చుకొనిపోయింది. జాతియ సంక్షేమము దృష్ట్యా, కొన్ని పరిశ్రమలలో విదేశీయుల సహకారము పొందకపోయినా మరియు ప్రస్తుతము పనిచేయుచున్న విదేశీ కంపెనీలు అభివృద్ధి చెందుటకు, స్థిరత్వము పొందుటకు అనుమతింపబడినా, యిట్టి విధానము నకు—పరాజయ గురిగా ఋజువుపడుగలదు.

విదేశీ అర్థిక సహకారము, భారీగా వచ్చునపుడు మరియు ఫలితమునకు వచ్చుటకు తక్కువ కాలము పట్టు పరిశ్రమల విషయము ఎంచు యీ విదేశీఆర్థిక సహకారము లాభదాయకము. ఇట్టివాని విషయములో వానియందు గల సాధక బాధల పరిశీలించియు, మరియు వానివలన వచ్చు లాభములనుసరించియు, మీ ఆదాయమును విదేశాలకు పంపుట న్యాయ సమ్మతముగా నుండును. ఇందుకు బదులుగా ప్రారంభమునందు పెట్టుబడి మూలధనమునకు అనేకచోట్ల యెన్నోరెట్లు అధికంగా ప్రతిఫలము నిచ్చునట్టి అధికముగా ఉత్పత్తి కావలసియున్న నిత్య వినియోగ సరుకుల విషయములోను జాతియ సంక్షేమ దృష్ట్యా, పరిమితమైన కాలమునకు మాత్రమే విదేశీ సాంకేతిక సహాయము మరియు యేది—యెట్లు అను తెలిసికొను సహాయము పొందుటయు మంచిది. మరియు యిట్టి సహాయము విషయములో కూడా రాయలిటీస్ చెల్లింపులేక యేది— యెట్లు అను సహాయమునకు పీజులు నిర్ణీత కాలమునకు మాత్రమే చెల్లించడం కూడా శ్రేయస్కరం.

జపాన్ దేశీయుల ఉదాహరణ

ఈ విషయములో జపాను ఒక ఉదాహరణ విధించింది. ఇది మనకు అనవసరంగదగినదిగా వున్నది.ఈ దేశము యింతకాలముగా యితరదేశములనుండి సాంకేతిక సహాయము మాత్రమే దిగుమతి చేసికొంటూ, పెట్టుబడులకుగాని యేవిధమైన మరో రూపంలో యేది—ఎట్లు అనే సహాయంగాని, తమ దేశపు మార్కెట్లలో అంతర్జాతీయపు బాండ్ పేరు నిరిగా విక్రయింపబడుటకుగాని యెంతమాత్రం అనుమతించలేదు. జపాన్‌లోగల వారిదేశపు మార్కెట్లలో అంతర్జాతీయ బ్రాండ్ పేర్లు విక్రయము నిషేదింపబడినదనియు, అయితే వానిని ఎగుమతి చేసికొనుటకు మాత్రము అనుమతి యివ్వబడునని యు చెప్పబడుచున్నది. ఫార్ముక్యుటికల్ ఇండస్ట్రీ మాత్రము నిది—యెట్లు ఫీజుక్రింద సదరు నిది—యెట్లు అనుదానికి పరువారు రెట్లు సొమ్మును విదేశీ ద్రవ్యముక్రింద ఎగుమతి చేయుచున్నది. ఇండియా అభివృద్ధి చెందుచున్న దేశము, ఇట్టి దేశము జపాను ఉదాహరణ మండి ఎంతో లాభము పొందకుండా వుండడం మిక్కిలి కష్టము.

అయితే మన దేశములో మాత్రము విదేశీ కంపెనీలలో అధిక భాగము బ్రాండెడ్ కన్‌స్యూమర్ పరికరం పరిశ్రమలు నడువుచూ, సదరు అంతర్జాతీయ బ్రాండ్లపేర్లు మనదేశపు మార్కెట్లలో ఉపయోగింపబడునప్పుడు వీరికి గల సాంకేతిక అర్థిక, లేక సహకార సంబంధములన్నియు ముడిపెట్టబడుచున్నవి. కాబట్టి విదేశీ కంపెనీలు మన దేశపు మార్కెట్ల నన్నింటిని ఆక్రమించుకొని, హెచ్చుగా ఉత్పత్తి చేస్తూ, తమ ప్రారంభములో పెట్టిన కొద్ది పెట్టుబడిమీదనే తామురాంచిన విస్తారమైన లాభములను విదేశములకు పంపగలుగుచున్నవి. అనేక సందర్భములలో ప్రారంభపు పెట్టుబడికంటే వారి వార్షికపు రెమిటెన్సులు యెన్నో రెట్లు అధికంగా ఉంటుంది. నిజానికి అట్టి లాభములు విదేశీ పౌండెడ్—కేపిటల్ మీదనేకాకుండా, బ్యాంకులు నుండి, మరియు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషనల నుండి పొందిన అర్థిక సహాయముమీద ప్రజలనుండి పొందిన డిపాజిట్సు, డిబెంచర్లు, ప్రీమియం మీద మరియు భారత పౌరులకు జారీ చేయబడిన వాటాల మీద కూడా పొందబడుచున్నవి.

బహుజాతుల కార్పొరేషనులు

ఇప్పుడు, ఇండియాలో విదేశీ కంపెనీలు ఎలా పని చేస్తున్నాయో వివరిస్తాను. ఇందులో అనేక కంపెనీలు బహు జాతుల సమాఖ్యలో భాగస్వాములుగా వుంటూ, విదేశములోని తమ ప్రధాన కార్యాలయములనుండి, కంపెనీ యొక్క వ్యవహారములను నడుపుచూ, మరియు పరిచూచుకొంటూ వుంటారు. ఈ కంపెనీలయొక్క అభివృద్ధి మరియు అర్థిక కేంద్రీకరణ, అధికారము మూడవ ప్రపంచమునందలి అభివృద్ధి చెందుచున్న దేశముల సాంఘిక,రాజకీయ మరియు అర్థిక జీవితములపై ఎంతో భయాందోళన కలిగించుచున్నదిగా ఉంటున్నందునవే యున్నై ఓడ్ నేస్సున్నలాలాకు, అర్థిక మరియు సాంఘిక కౌన్సిలు వారు యీ విషయం వివరముగా పరిశీలించుటకుగాను ఎన్నోకొనియున్నారు. "అంక్ టాడ్" వారి ఇటీవలి పరిశీలనలో ఈ కంపెనీలయొక్క మొత్తము ఉత్పత్తి విలువ అనేక దేశములలో 'జి ఎన్ పి' కంటే మించియున్నట్లు కనుగొనబడినది. అందుచేత యీ బహు జాతుల కంపెనీ యజమానులు మన దేశ అర్థిక ప్రగతిని కుంటువడ చేయుటయేగాక, అనేక దేశముల సార్వభౌమత్వమును కూడా కూలద్రోయుటకు పూనుకొనుచున్నారు.

ఈ బహుజాతుల కంపెనీలు, తమ సబ్సిడియరీలు లేక బ్రాంచి ఆఫీసులు లేక పెట్టుబడి సహకారము పొందిన స్థానిక సంస్థలతో కలిసియు పని చేస్తున్నవి. వారు పని చేసే విధానము యెట్లున్నా సరే, యీ కంపెనీల యొక్క ప్రధాన గమ్యము అధిక లాభముతో కూడిన అధిక ఉత్పత్తి మరియు తమ ప్రారంభపు పెట్టుబడులకంటే యెన్నో రెట్లు హెచ్చు అయిన లాభమును పొందుట. ఇది వారు ఎల్లప్పుడు తప్పక సాధిస్తారు.

అంతర్జాతీయ బ్రాండ్ పేర్లు

అంతర్జాతీయ బ్రాండ్ పేర్లు వాడుట ద్వారా పై విధానమును సాధించవచ్చును మరియు యీ విధానముద్వారా దేశమునందలి పోటీలను కీరు తొలగించుచున్నారు. మన దేశములో విదేశీ కంపెనీలు వినిమయ వస్తువులతో వ్యాపారము చేయడము సుస్పష్టమైన విషయము. ఎందుకంటే అంతర్జాతీయ బ్రాండ్ల పేర్లు ధరలలో స్థిరమైన లాభములను తెచ్చిపెట్టగలవు. మరియు లాభముల ద్వారా, రాయలిటీల ద్వారా, నో—హౌ ఫీజు, ప్రధాన కంపెనీయొక్క ఖర్చులతో వాటాలు వగైరాల ద్వారా విదేశీ మారకపు ద్రవ్యమును యెంతో భారీయెత్తున యితర దేశాలకు పంపడం జరుగుతూంది.

స్వంత యాజమాన్యత్వము గల క్రేజ్ మార్కులను ఉపయోగించుటకు గల హక్కులను దేపిటలైజు చేయుటద్వారా పైన తెలుపబడిన రాయలిటీ చెల్లింపు విషయములో అనేక విదేశీ కంపెనీలు ఒక విచిత్ర చెల్లింపు విధానమును అనుసరిస్తున్నారు. ఉదాహరణకు, ఇట్టి ప్రతిఫలాపేక్షతో, సిగరెట్ సరిత్రములోని విదేశీ గుత్తదార్లు, సీరెంటు కంపెనీకి రు. 4—90 కోట్ల విలువకు వాటాలు జారీ చేసినవి. దీనికి ప్రతిఫలముగా, అంతర్జాతీయ బ్రాండ్ల కొరకై, డివిడెండు రూపములో రు. 70 అక్షలు ప్రతి యేటా చెల్లింపవలసి వస్తూన్నది. ఇది ఒక సుస్థిరమైన చెరువు. దీనికి తోడు వాటాల మొత్తముకూడా దానికి తగిన విలువకు విదేశీ మారకపు ద్రవ్యములో తరలించే జవాబుదారి కూడా కలిసియున్నది.

ఈ విదేశీ కంపెనీలు మనదేశములో పని చేయడం ద్వారా మరొక గొప్ప నష్టము కూడా ఉంది. అది యేమంటే, దేశములో యెంత నో—హౌ పరిజ్ఞానము లభిస్తున్నా, దినదినము అభివృద్ధి చెందుచున్న యీ దేశంలోని వాడుకదారులు యెంతో విరిగిన వున్నా, తరచు భారతీయ సంస్థలు పెరిగేందుకు వీలు లేకుండా 100% విభాగము కలిగిస్తున్నవి.

అంతర్జాతీయ ప్రఖ్యాతిగం బ్రాండు పేర్లకు చెందిన ఉత్పత్తులన్నియు విదేశీ యాజమాన్యము లేక ఉత్పత్తి కలిగియున్నట్లు బాహాటంగా ప్రకటింపబడుచూ లేక హక్కులు కలిగియున్నా కూడా అవన్నియు ఇండియాలోనే తయారగుచున్నవి. అయినా యివి మనదేశమునందలి అభివృద్ధికి మూలధారమును కొల్లగొట్టుటకు కేవలము విదేశీ పెట్టుబడుదారులకు లాభదాయకముగా మాత్రమే వుంటూన్నవి. మనకు 1947లో రాజకీయ స్వాతంత్ర్యము లభించినది మొదలు మనము యీ స్వాతంత్ర్యము రాక మునుపు ప్రచారము చేయుచూ మరియు అనుసరించిన స్వదేశీ సిద్ధాంతములకు సుదూరమైపోయినాము. కాబట్టి మేము ప్రస్తుతపు యువతరానికి యిప్పుడు చెప్పదలచుకొన్నదేమంటే, మనము ప్రతిదినము వాడుచుండే ప్రతి ఉత్పత్తి వస్తువు ద్వారా, తెలిసియో తెలియకనో, ఇండియాలోని విదేశీ కంపెనీచే, విదేశీ బ్రాండు పేర్లలో తయారగుచున్న వస్తువులను వాడుట ద్వారా విలువైన మన విదేశీ ధనసంపత్తిని కరిగించేస్తున్నాము. ఉదాహరణకు టూత్‌పేస్టు, టూత్‌బ్రష్, రొట్టె, టీ, కాఫీ, డ్రింకింగ్ చాకొలెట్, సాఫ్ట్ డ్రింక్సు, బిస్కెట్లు, కన్‌ఫెక్షనరీ, సిగరెట్లు, అగ్గిపుల్లలు, సోపులు, కాస్మెటిక్స్, ఫార్మాక్యూటికల్స్, బ్యాటరీలు, ఎలెక్ట్రిక్ బల్బులు, ట్యూబ్‌లైట్లు, టైసికిల్సు, మోటారు రైటర్లు, టైర్లు, లేక యింకా అనేకమైన మీరు వాడే వస్తువులు.

ఇటీవల ఢిల్లీలో "యూనిడో" సర్వేక్షణలో కెల్వినేటర్ మార్కుదల మీద ఒక అంతర్జాతీయ పరిశీలన సమావేశము జరుపబడింది. అందులో, విదేశీ ఉత్పత్తులతో సమానమైన మేలురకం ఉత్పత్తులు వృద్ధికి, నో—హౌ సహాయముతోనే చేయగలిగియున్నప్పుడు, అంతర్జాతీయ బ్రాండ్ పేర్లతోను మరియు క్రేజ్ మార్కులతోను, "మైమరపించే కెల్వినేటర్"తో తయారయ్యే సరకులు, అభివృద్ధి చెందుచున్న దేశాలు అంగీకరించకుండా వుండేట్లు తగుమైన జాగ్రత్తలను చేసికొనడం మంచిదనే సకారమైన హెచ్చరిక చేసియున్నారు.

వాడుకదార్లు ఎలుగుపూసి మోసగింపబడుచున్నారు :

అంతర్జాతీయ బ్రాండ్ పేర్లతో మన దేశమునందు విక్రయింపబడుచున్న వస్తువులన్నియు, విదేశాలలో విక్రయింపబడు వస్తువులతో తప్పకుండా సరిపోలియుండవలె నవే నిర్ణీత విధానం మేమియులేదు. ఇండియాలోని వాడుకదార్లు, శ్రేష్ఠతకు కాదు డబ్బుయిచ్చునది. పేరునకు మాత్రమే యిస్తున్నారు. దురదృష్టవశాత్తు గా, మన దేశములో అనేకులు విదేశీ కంపెనీల యొక్క దిగుమతి కాబడినట్టియు, ఇండియాకు దొంగతనంగా తేబడినట్టియు అంతర్జాతీయ బ్రాండ్ పేర్లతో విక్రయింపబడుచున్న సరకులమీదనే మోజు చూపిస్తున్నారు.

ఈ విదేశీ కంపెనీలు, తమ సమాఖ్యయొక్క స్వరూపమునే మార్చుటకు వీలగా, అనుకూలమైన భారతీయ నామములను తగిలించుకొనియున్నారు. అయితే మార్కెటింగు విషయము వచ్చేటప్పటికి, సరకులు అధికంగా విక్రయము అయ్యేందుకు వీలుగా, విదేశీ యాజమాన్యత్వమును, అంతర్జాతీయ బ్రాండ్సు పేర్లను విడివిగా ప్రచారంలోకి తెస్తున్నారు. అందుచేత మనదేశములో 100% దేశీయపు పెట్టుబడితో తయారైన శ్రేష్ఠమైన సరుకులు విక్రయింపబడుటకు కూడా పై ప్రచారం అడ్డు తగులుచున్నది.

పరిమితమైన వర్తకపు విధానములు :

విదేశీ కంపెనీలు ప్రారంభములో తాలా వరకు రంగములోనికి మిక్కిలి పరిమితమైన విధానంలో ప్రవేశిస్తూ— మేకుకు సన్నముగా వుండే వైపు ప్రథమంలో ముందు కొచ్చేట్లుగా — ఆటుపైన అనతికాలములోనే అని పెరిగి, పెద్దవై, ఉత్పత్తినంతా స్వాధీనం చేసికొని, మార్కెట్టునంతా కుంభ పాస్తాలక్రిందికి తీసికొనివస్తాయి. మరియు దేశీయ పరిశ్రమలన్నియు మార్కెట్లనుండి తుడిచిపెట్టబడతాయి. ఈ గుత్త వ్యాపారం, అంతకంతకూ అధికమై, దేశములో పారిశ్రామిక ప్రగతిని సక్రమపరుస్తూన్న, చట్టాలు వున్నా కూడా, ఆ కంపెనీలు పెరిగిపోతూనేవున్నవి.

ఈ గుత్తవ్యాపారములన్నియు ఒకే విధానము పొందియుంటాయి మరియు పోటీని తొలగించేందుకు యివన్నియు ఒకేవిధమైన నిర్బంధ విధానములను అనుసరిస్తాయి. వారు పనిచేసే విధానపు వివరములు :

1. సాధారణ వ్యాపార మార్గములను అడ్డుకొనడము.

2. సదరు బ్రాండ్ పేరు— ముఖ్యముగా విదేశీ యాజమాన్యము వున్నట్లు తెలుపుచూ, అంతర్జాతీయ బ్రాండ్స్ పేర్లను ఉపయోగించడము.

3. ధరలను తగ్గించడము మరియు ధరల తంత్రముగా సృష్టించడము.

4. పోటీదారుని కొనివేయడము లేక అతని ఉత్పత్తి శక్తిని కొనివేయడము.

5. పోటీ బ్రాండ్లను దూషించడము.

అధికమైన ఆవశ్యకతను యెదుర్కొనేందుకుగాను, 100% ఇండియన్ కంపెనీలే ఉత్పత్తి చేయాలని, సిగరెట్ల ఉత్పత్తిని ప్రోత్సహించుటకుగాను ఇండియా ప్రభుత్వము హర్షింపదగిన ఒక నియమాన్ని విధించింది. ఇందువలన యే విదేశీ కంపెనీకిగాని, తమ కంపెనీ వృద్ధి చేసికొనేందుకు లేదా క్రొత్త యూనిట్లు నెలకొల్పేందుకుగాని యింత వరకు లైసెన్సు మంజూరు చేయలేదు. అయినా కూడా మనదేశము నందలి 70% పైగా ప్రబలమైయున్న విదేశీ గుత్త సంస్థలు, ప్రభుత్వమునకు తెలుపకుండానే, లేక యెట్టి లైసెన్సు లేకుండానే, దేశీయ యూనిట్లు ఆదర్శమైన కపాసిటీకి పరిమితమై బాధపడుచుండగా, పై కంపెనీలు మాత్రం, అభివృద్ధి చెందుతూనే యున్నవి.

ఇండియా కంపెనీలచే తయారు చేయబడిన అనేక రకములైన ఉత్పత్తులను తమ బ్రాండ్ పేర్లతో విక్రయించుటకు విదేశీ మూల కంపెనీలపై అంక్ష విధించి, సకారములో ప్రభుత్వమువారు సరియైన పని చేసియున్నారు, అదేవిధముగా, విదేశీ మారక ద్రవ్యమును విదేశములకు పంపుటకు అంక్షలు విధించుటకు మరియు మన అర్థిక జీవితమున్నూ, యా మూల కంపెనీలకు గల పట్టు సడలించుటకు అవసరమైతే, వానిని జాతీయంచేయుటకు తగుమైన చర్యలుకూడా తీసికొనబడు చున్నది. ఇట్టి పటిష్టమైన చర్యలు యిప్పుడు మూలె వంటి ప్రధానమైన పరిశ్రమల మీద తీసికొనబడుచున్నవి. యిలాంటి చర్యలు యింతకుముందే యెప్పుడో సబ్బులు మరియు అగ్గిపుల్లల పరిశ్రమలపై తీసికొనబడియున్నవో, యిప్పుడు విదేశీమారక ద్రవ్యమును నిలువ చేయుటకై తీసికొనవలసినట్టియు, 100% భారతీయ పరిశ్రమలను అభివృద్ధిపర్చుటకున్ను, తక్కువ ప్రాధాన్యత & అత్యవసరము లేక వాడుక వస్తువులకు చెందిన పరిశ్రమలయొక్క విదేశీ గుత్తసంస్థలను అదుపులో వుంచుటకు తీసికోవలసిన చర్యలకు అడ్డంకులేమియు యుండియుండేవిగావు.

నలభై యేండ్లు, అనేక క్రమంలకు, పరీక్షలకు, నిపత్తులకు గురియైన తరువాత మీ కంపెనీ యిప్పుడు సిగరెట్ పరిశ్రమలో దేశీయ విభాగములో అత్యున్నత స్థానమును, అలంకరించియున్నది. ఇదే పరిశ్రమలో యింతకుముందు విదేశీ గుత్త సంస్థలు 200 ల భారతీయ కంపెనీలను తుడిచిపెట్టుటయే కాక, యీ రంగములో ప్రవేశింపనియకుండా చాలా వాటికి అడ్డు తగిలినాయి. ఇట్టి పూర్వపరిస్థితో, నేను యిప్పుడు 1971—72 లో మీ కంపెనీ పని చేసిన తీరును వివరిస్తాను. ఇది మొత్తముమీద సిగరెట్ పరిశ్రమ కేమియు అంత విశేషమైన యేడాది కాదు. అయినాకూడా మీ కంపెనీ తన స్థానమును స్థిరపరుచుకొనుటనే యున్నది.

కంపెనీ కార్యక్రమములు

ఈ కంపెనీ యొక్క అమ్మకపు మొత్తము 1970—71 లో రు. 39—60 కోట్లుగా వుంటూ, యీ రివ్యూ కాలములో రు. 40—79 కోట్లకు పెరిగింది. 1971—72 లో ఎక్సైజు డ్యూటీలు ఒకదఫా 1971 డిసెంబరులోను మరొక దఫా 1972 మార్చిలో కేంద్ర బడ్జెట్‌లోను రెండు మారులు పెంచబడిన విషయము మీకు తెలియును. ఇట్టి ఆదన ఎక్సైజు డ్యూటీల విలువ రు. 2.17 కోట్లకు పెరిగింది. మనదేశమునందలి కోట్లాది ప్రజల యొక్క మిక్కిలి తక్కువ ఆదాయమును మనము వందుంచుకొని మీ కంపెనీ ప్రభుత్వం వారికి ఒక విజ్ఞప్తిని చేసింది. నిజానికి సిగరెట్లు మరియు టీ వంటి మరి కొన్ని అయిటములు మాత్రమే బహిరంగ: యీ పేద ప్రజలు పొందగలిగిన అవందదాయకమైన సరకులు అందుచేత యిట్టి కోట్లాది వాడుకదారుల మేలు కొరకున్ను మరియు చిరకాల రివిమ్యూ దృష్ట్యాతో కూడా, యిట్టి సరకులు సామాన్య మానవునికి అందుగడతో వున్నట్లు తయారుచేసి విక్రయం చేయడం యెంతో మంచిదని తెలియసరిచియున్నాము.

మనదేశ అర్థిక పరిస్థితిలో అన్నివైపుల ధరలు పెరిగిపోతూనే వున్నవి. అందుచేత అన్నిరకములైన ఉత్పత్తుల ధరలు పెరిగిపోయినవి. ఇంతేకాకుండా యీ వివరితమైన ధరల పెరుగుదల, వాడుకదారు యొక్క కొనుగోలు శక్తిపై దెబ్బతీసింది. దాని ఫలితముగా సిగరెట్ లాంటి అనుదిన వాడుక అయిటము యొక్క అమ్మకముపై కూడా గట్టి దెబ్బతీసింది. దేశములో అనేక ప్రాంతములందు సంభవించిన అనావృష్టులు మరియు కాటకములు, అధికంగా వాడబడుచున్న సరకుల అమ్మకముపై కూడా దెబ్బ తీశాయి. ఇట్లు సిగరెట్ మార్కెట్టులో జరిగిన మదింపు మూలంగా తీవ్రమైన పోటీ సాధారణంగా యేర్పడిపోయింది.

జాయింట్ సెక్టరులో గల సిగరెట్ ఫ్యాక్టరీలు

ప్రాంతీయ అసమానత్వములను తొలగించుటకున్ను మరియు గుత్త సంస్థల చేతులలో కరుడుకట్టి పోయిన అర్థిక శక్తిని తొలగించుటకున్ను పరిశ్రమలను వికేంద్రీకరణము చేయుటయే ప్రభుత్వము వారి విధానమై యున్నది. ఈ విధానమునకు అనుగుణముగా మనదేశమునందలి ఆరు రాష్ట్రములు జాయింటు సెక్టర్‌లో సిగరెట్ ఫ్యాక్టరీలు నెలకొల్పుటకు అధికారపు ఉత్తరవులు పొందియున్నవి. ఇట్టి కంపెనీలకు సంపూర్ణమైన సాంకేతిక నో—హౌ మరియు కొంత మూలధనపు సహాయములు చేయుటకు మీ కంపెనీ ప్రతిపాదనలు అంగీకరించింది.

ఎగుమతులు :

రివ్యూకు మరల 4000 అక్షల పైచిలుకు సిగరెట్లు యెగుమతి చేయబడినందిగా, మీ కంపెనీ అర్థరు పొందింది. ఈ రివ్యూ కాలములో మీ కంపెనీ రు. 115 అక్షల విలువ గల సిగరెట్లను యెగుమతి చేసింది. మరియు రు. 33 అక్షల విలువ గల, పొగాకును కూడా యెగుమతి చేసింది. పాంగరీ నుండి మొదటి దఫాగా తొలి యెగుమతి ఆర్డరును మీ కంపెనీ పొందినదనియు మీకు తెలుపుటకు నేను మిక్కిలి సంతోషిస్తున్నాను. ఈ ఆర్డరును నెరవేర్చుటకై మనదేశ ఒక రకమైన కస్టమ్—మేడ్ ప్యాకింగు రూపొందించబడింది.

రాబోవు యేండ్లలో, యీ కంపెనీ తన యెగుమతులను అధికం చేసేందుకు తగిన యేర్పాట్లు చేయుటకున్నూ ఆలోచిస్తున్నది.

బరోడా ఫ్యాక్టరీలు :

బరోడా ఫ్యాక్టరీ ప్రారంభపు ఉత్పత్తికి ఉపకరించింది. ఇచ్చట కొంతవరకు యంత్ర సామగ్రులు నెలకొల్పబడినవి. మరికొన్ని నెలకొల్పబడవలసియున్నవి. ఇందు కొన్ని రవాణాలో వున్నవి. మరికొన్ని ఓడలకు యెత్తవలసియున్నవి. లైసెన్సులను పొందు విధానము నందున్ను మరియు నిర్మాణపు సామగ్రులు వగైరాలు పొందుటయందున్ను కొంతవరకు తప్పనిసరిగా ఆలస్యములు జరుగుచున్నవి.

ఆశాజనకమైన భవిష్యత్తు:

దేశీయ సిగరెట్ పరిశ్రమ విషయములో సాధారణముగాను ముఖ్యముగా మీ కంపెనీ విషయములోను భవిష్యత్తు ఆశాజనకముగా వుండగలదని నేను భావించుటకు సంపూర్ణాధారములు గలవు. కేంద్రప్రభుత్వము అవిరామముగా నియమమైన పద్ధతి పెంపొందించుటకు తీవ్రమైన చర్యలు ఉధృతం చేయుటకు, మరియు విదేశీయులు మన అర్థిక రంగముపై పొందియున్న అధికారములను పరిమితిలో పెట్టుటకు తగిన చర్యలు తీసికొనుటకు యుక్తమైన యెత్తుగడ యెంతో కాలము పట్టదు. సిగరెట్ల అవశ్యకతలోని పెరుగల కంతకు సంపూర్ణముగా భారతీయ యాజమాన్యపు కంపెనీతో తగిన శ్రద్ధ తీసికొనవలెనను ప్రభుత్వము ప్రకటించిన విధానము అను సంపూర్ణముగా అమలుపరుచుట ద్వారా, భారతీయ సిగరెట్ పరిశ్రమకు ఆశాజనకమైన భవిష్యత్తు గలదని నేను గాఢంగా నమ్ముచున్నాను.

నేను నా ప్రసంగమును ముగించుటకు ముందుగా, బోర్డు నందలి నా సహచరులకు, కంపెనీ ఉద్యోగులకు, సంపకముదారులకు మరియు యీ పత్రకమునకు అన్నివిధముల సంబంధించిన వారికి, గోల్డన్ టుబాకో యొక్క ప్రస్తుతం అధ్యక్షుడు ఆంధ్ర విశ్వవిద్యాలయం లా కాలేజ్ విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ నుప్పు వరపు వెంకయ్యనాయుడు విజ్ఞప్తి చేస్తున్నారు. 27 ఉదయం 9 గంటలకు ప్రతినిధుల సభ మధ్యాహ్నం 2 గంటలకు సాధారణ సమావేశం, సాయంత్రం 4 గంటలకు విద్యార్థి వూరేగింపు, ప్రతినిధులకు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు.

గుంటూరు జిల్లా

విద్యార్థి నాయకుల సమావేశం

గుంటూరు, జనవరి 17: జిల్లా విద్యార్థి నాయకుల సమావేశం నేడిక్కడ జరిగింది. విద్యార్థి నాయకుడు శ్రీ పి. జె. లగస్టిన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. 55 విద్యాసంస్థలకు చెందిన 86 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయారు. శ్రీ జి. కృష్ణ గుంటూరు స్వాగతం పలికారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పేర్కొంటూ సమావేశంలో తీర్మానించారు.

పోలీసు కాల్పులలో మరణించిన వారికి జోహార్లు అర్పించారు. వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ఎట్టి త్యాగాలకయినా వెనుదీయక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించాలని ప్రతిజ్ఞ చేశారు.

తెలంగాణా నుంచి ఇతర ప్రాంతాలకు వెడుతున్న ఆహార ధాన్యాలను ఆపుచేసి ఈ ప్రాంతం వారికి సరసమైన ధరలకు సంపిణి చేయాలని కోరారు.

సమైక్య వాదుల, ఉద్యమ వ్యతిరేకకారుల అక్రమ చర్యలను అరికట్టాలని తీర్మానించారు. విద్యార్థులు రాజకీయ నాయకుల చర్యలను జాగ్రత్తగా కనిపెట్టాలన్నారు.

వసూలు చేస్తున్న పరిశ్రాలు ఎస్. జి. ఒ.ల కుటుంబాలకు, మృతవీరుల కుటుంబాలకు, గాయపడిన వారికి సక్రమంగా చేరేవిధంగా విద్యార్థులు జాగ్రత్తగా చూడాలన్నారు. సహాయ నిరాకరణ కట్టుదిట్టంగా అమలు జరుగాలని, అరెస్టు చేసిన నాయకుల విడుదల జరుగాలని, పోలీసు కాల్పుల పై న్యాయ విచారణ జరుగాలని కోరుతూ తీర్మానించారు. కలెక్టర్లను ఎస్. పి. లను బదిలీ చేయడం వల్ల ఉద్యమం ఆగదని పేర్కొన్నారు.

ప్రజల కోర్కెలను అణచడానికి రాష్ట్రపతి పాలన ప్రవేశపెడితేలదిఅనివేకం కాగలదన్నారు. జనవరి 26 న జై—ఆంధ్ర పతాకాలను ప్రతి యింటిపై

గుడివాడలో పికెటింగ్

తంతి, తపాలా మొదలైన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు బంద్

గుడివాడ, జనవరి 17 : మహిళలు,ఆంధ్ర సేన విద్యార్థులు ఇతరులు నేడిక్కడ స్టేట్ బ్యాంక్, జాతీయం చేయబడిన ఇతర బ్యాంకులు, టెలిఫోన్ ఎక్స్ఛేంజి, ఎల్. ఐ. సి., ప్రభుత్వ ఇతరకార్యాలయాలు, పోస్టాఫీసులపై పికెటింగ్ జరిపి వాటిని మూయించివేశారు.

ఈ రోజు ఉత్తరాలు బట్వాడా చేయకపోవడమేగాక, టెలిగ్రాములు కూడా తీసుకోలేదు.

ఉద్యమకారుల ఆందోళన ఫలితంగా నేడు గుడివాడ డిపో నుంచి బస్‌లు ఇతర ప్రాంతాలకు వెళ్లలేదు. ఐయిట డిపోల నుంచి బస్‌లు రాలేదు.

గుడివాడ పంచాయితీ సమితి కాంగ్రెసు సభ్యులు సమితి అధ్యక్షులు శ్రీ ఆడుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశమై ఆంధ్ర కాంగ్రెసు పంచాయితీ సమితి కార్యాచరణ సంఘం అనుదాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దానికి అధ్యక్షులుగా శ్రీ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా శ్రీ కొడాలి జగన్మోహనరావు, కార్యదర్శిగా శ్రీ లింగంనేని నరసింహారావు సంయుక్త కార్యదర్శులుగా శ్రీ వల్లభనేని కోటేశ్వరరావు, శ్రీ విరాబత్తిన గోపాలస్వామి, సభ్యులు శ్రీయుతులు ఎం. ఎల్. ఎ. కటారి సత్యనారాయణరావు, ఎం. ఎల్. సీ.లు గంటా కృష్ణమూర్తి, వల్లభనేని కమలకుమారి, డి. నాగేశ్వరరావు, నూతక్కి భాస్కరరావు, వీరనేని లక్ష్మీనరసింహారావు ఎన్. వెంకటేశ్వరరావు, ఎ. రామమోహనరావు, ఎం. భాస్కరరావు.

మరి కొందరు సభ్యులను కోఆప్ట్ చేసుకునేందుకు అధ్యక్షులకు అధికారమివ్వబడింది.

గుడివాడ బార్ అసోసియేషన్ శ్రీ కంచర్ల లక్ష్మణస్వామి అధ్యక్షతన సమావేశమై, ఆంధ్ర న్యాయవాదుల కేంద్ర కార్యాచరణ సమితి నిర్ణయం ప్రకారం ఈ నెల 31వ తేదీ వరకు కోర్టులను బహిష్కరించుటకు నిశ్చయించారు.

రుద్రపాక మహిళలు పూరేగింపుగా గుడివాడ పోలీసుస్టేషనును పికెటింగు చేయుటకు వెళ్లు దృశ్యము.

జనవరి 21 నుంచి ఉద్యమం ఉధృతం

మద్రాసు గోష్ఠిలో శ్రీ కొండయ్య ప్రకటన

మద్రాసు, జనవరి 17 : రాష్ట్రపతిపాలన విధింపువల్ల ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమమయితే ఆ చర్య హర్షదాయకం కాగలదని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్ష వర్గం సభ్యుడు శ్రీ జి. వి. కొండయ్య నేడు ఇక్కడ ప్రకటించారు.

రాష్ట్రపతిపాలన విధింపోయాంటే ప్రత్యేక ఆంధ్రకోసం జరుగుతున్న ఆందోళనవల్ల 50 శాతం విజయం లభించినట్లేనని, అయితే ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు తప్ప మరొకటి తృప్తి కల్గించజాలదని ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్ర తెలంగాణా ఏర్పాటును మాత్ర ప్రాయంగా ఆమోదించినట్లు ప్రధాన మంత్రి మొదటనే ప్రకటించాలని, అరెస్టయిన నాయకులను విడుదల చేయాలని, ఆ తర్వాతనే సంప్రతింపులు జరపదగునని ఆయన అన్నారు.

ప్రత్యేక ఆంధ్రఉద్యమానికి ప్రజలమద్దతు లేదు ఎవరైనా సందేహించినట్లయితే రిఫరెండం జరుపనున్నదని ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా కూడా నమ్మైక్యవాది ఆనేవాడు లేడని ఆయన చెప్పారు.

కాంగ్రెసు, కాంగ్రెసేతర పక్షాలు కార్యాచరణ సమితుల సమన్వయ సంఘం ఈ నెల 21వ తేదీన కాకినాడలో సమావేశమవుతోందని కాంగ్రెసు పార్టీ కార్యాచరణ సంఘం కూడా అదే రోజున అక్కడ సమావేశమవుతుందని, ఆ వాటికి ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటుకు కేంద్రం అంగీకరించక పోయినట్లయితే ఉద్యమం తీవ్రం చేయబడుతుందని ఆయనతెలియజేశారు. "ఏ పని జరగడానికి మేము అనుమతించము. ప్రభుత్వం ఉండదు. కార్యాలయాలను వశపరచుకొంటాము. రైళ్లు, బస్సులు నడువవు. తపాలా కార్యాలయాలు పని చేయవు." అని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించడంవల్ల ఇతర రాష్ట్రాలలో కూడా ఏర్పాటు డిమాండ్లు ఉత్పన్నమవుతాయనుకోవడం నిరాధారమని ఎందుచేతనంటే ముల్కీ, నాన్ ముల్కీ అనేది ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితమైన విశిష్టమయిన లక్షణాలని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా శ్రీ పి. వి. నరసింహారావును కాంగ్రెసు అధిష్టానవర్గం ఆదేశించినట్లు తనకు వర్తమానం అందినదని ఆయన అన్నారు.

గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షుని నిరాహారదీక్ష

కర్నూలు, జనవరి 17 : కర్నూలు జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షుడు, కమ్మర్షియల్ టాక్స్ ఆఫీసర్ అయిన శ్రీ జి. రామచంద్రరావు నిన్నటి నుండి రెండు రోజుల నిరాహారదీక్ష ప్రారంభించారు. ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆందోళనలో భాగంగా గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం యిచ్చిన పిలుపు మనసరించి యీ చర్య గైకొన్నారు. స్వ.వి

ఈ 19న కర్నూలు జిల్లా ఆంధ్ర కార్యాచరణసమితి సభ

కర్నూలు, జనవరి 17 : ఆంధ్ర కార్యాచరణ సమితి కర్నూలు జిల్లా విభాగం సమావేశం యీ నెల 19న కర్నూలులో జరుగుతుంది. ఈ సమావేశంలో ఎం. పీ.లు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్ పంచాయితీ సమితుల సభ్యులు, విద్యార్థి విద్యార్థినులూ, పదకొండు తాలూకాల నుండి ప్రతినిధులూ పాల్గొంటారు.

ఆ రోజున బ్రహ్మాండమైన బహిరంగ సభ జరుగుతుంది. స్వ.వి

విజయవాడ హత్య కేసులో ముగ్గురి అరెస్టు

విజయవాడ, జనవరి 17 : 10వ తేదీ నాటి రాత్రి శ్రీ మానికొండ సీతారామయ్య హత్యకేసుకు సంబంధించి, పోలీసులు గొల్లపూడివద్ద ముగ్గుర్ని అరెస్టు చేశారు.

వారి పేర్లు యివి:—శ్రీ చాంద్‌బాషా (23 సంవత్సరాలు పైకిల్‌షాపు మెకానిక్) షేక్ కరిముద్దీన్ (మోటార్ మెకానిక్) చోడిపిట్టి రాజు. ఈ కేసుపై ముఖ్య నిందితులకై గాలింపు జరుగుతున్నది.

చీరాలలో మహిళపై అత్యాచారానికి యత్నం

ఆంధ్ర పట్టణాలనుంచి సైనిక దళాలను తీసివేయాలని నాయకుల విజ్ఞప్తి

("స్వయ విలేఖరి)

చీరాల, జనవరి 17 : ఇక్కడ ఎన్.ఆర్.పి. మునిసిపల్ ఉన్నత పాఠశాలఆవరణలో మంగళవారం కొంతమంది సైనిక సిబ్బంది మొన్న సాయంకాలం దారికాని ఒక స్త్రీని అటకాయించి ఆమెపై అత్యాచారం చేయబోయారని ఆమె కేకలు విని దగ్గరలో వున్న జనం వెళ్లి ఆమెను రక్షించారని తెలిసింది. తాలూకా కార్యాచరణ సంఘం, పురజనులుచేసిన విన్నపమును పురస్కరించుకొని చీరాల తహసిల్దార్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈ సంఘటన గురించి దర్యాప్తు జరిపారు. సైనిక సిబ్బందిపై ఒక కన్నువేసి వుంచడానికి పోలీసు సిబ్బందిని నియమించగలమని వారు హామీ ఇచ్చారు. సైనికులు స్త్రీలపై అత్యాచారం జరిపి ప్రజలను రెచ్చగొట్టకముందే వారిని ఆంధ్ర పట్టణాలనుంచి తరలించాలని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ తుమ్మలచౌదరి, తాలూకా కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నిరాహార దీక్షలు

ప్రత్యేక ఆంధ్రను కోరుతూ శ్రీ ఎస్. జె. మోహనరావు చేస్తున్న నిరాహార దీక్ష నిన్న మధ్యాహ్నమిదవరోజులో ప్రవేశించింది. ఆంధ్ర రత్న విగ్రహం దగ్గర నిన్న పదిమంది బాలికలు, ఇద్దరు బాలురు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

144వ సెక్షన్ పాడిగింపు

చీరాల పట్టణంలోను పేటపాలెం, ఈపూరుపాలెం, పరమారు గ్రామాలలోను 144వ సెక్షన్‌ను జనవరి నెలాఖరువరకు పొడిగిస్తూ తాలూకా మేజిస్ట్రేటు శ్రీ జె. మల్లిఖార్జున్ ఉత్తర్వు చేశారు.

5 వేల మంది ఊరేగింపు

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ మున్నంగి వారిపాలెం, గన్నవరం, పూనూరు, పెద జాగర్లమూడి, సూర్యపాలెంలకు చెందిన 5 వేలమంది ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతోను, జై ఆంధ్ర ప్రభల పతాకాలతోను పది గ్రామాలగుండా బ్రహ్మాండమైన పూరేగింపు జరిపారు.

ఆ తర్వాత జరిగిన సభలో శ్రీ జై. వెంకటరావు (ఎం. ఎల్. ఏ.) శ్రీ బొబ్బిలి సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, శ్రీమతి డి. ఇందిర(ఎం.ఎల్.ఎ.), శ్రీ జి. ఆనందరావు ప్రభృతులు ప్రసంగించారు. రాష్ట్రంలో విధించనున్న రాష్ట్రపతిపాలనతో అలసత్వానికి గురి కాకుండా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించేవరకు ఉద్యమాన్ని కొనసాగించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి నాయకుల ప్రకటన

ప్రత్యేకాంధ్ర తప్ప ఏదీ సమ్మతంకాదు

చీరాల, జనవరి 17 రాష్ట్ర విభజన తప్ప, రాష్ట్రపతి పరిపాలనగాని శాసనసభను రద్దుచేయటంవలనగాని ప్రజలు తృప్తి పడరని ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆగస్టిన్ నిన్న సాయంత్రం బాపట్లలో ఎన్. జి. ఓ.ల సభలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

ప్రధాని ఇప్పటికైనా రాష్ట్రంలో పరిస్థితిని గమనించాలని ఆయన అన్నారు. ఆంధ్ర ఉద్యమకారులపై ప్రధాని యుద్ధం ప్రకటించి, ఇప్పుడు కాంగ్రెసు ఉన్నతాధికార సంఘాన్ని నియమించటం కేవలం ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించటానికేనని శ్రీ వెంకయ్య నాయకుడు తదితర విద్యార్థి నాయకులు విమర్శించారు.

ప్రధాని పత్రికాన్ని బలపరిచే శాసన సభ్యులకు, ఎం. పీ. లకు శ్రీ వెంకయ్యనాయుడు ఒక విజ్ఞప్తిచేస్తూ ప్రత్యేకాంధ్ర ఉద్యమంలోచేరకపోయినా కనీసం ఉద్యమ తీవ్రతను తక్కువ అంచనా వేయవలదని కోరారు.

అంతకుముందు వుద్యోగులను అరెస్టు చేసినందుకు నిరసనగా ఎన్. జి. ఓ.లు ఒక పెద్ద వూరేగింపు జరిపారు. (స్వ.వి.)

—:o:—

ఇంటింటా జై ఆంధ్రపతాక

'యునైటెడ్ స్టూడెంట్స్' కృషి

విజయవాడ, జనవరి 17: ఇక్కడ లబ్బీపేట యునైటెడ్ స్టూడెంట్ అసోసియేషన్‌వారు లబ్బీపేటలోని ఇంటింటికి జై ఆంధ్ర పతాకాలు ఎగురవేసి ఇంటికి 2 రూపాయలు చొప్పున విరాళాలు వసూలు చేశారు. ఈ విరాళాలను వారు ఎన్. జి. ఓ. వారికి మరియు మృతవీరులకు సహాయార్థంగా వసూలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమమును వీరు 13వ తేదీనుంచి చేపట్టారు. ఇంకా విజయవాడ సమీపములోవున్న పల్లెటూరులకు కూడా వెళ్లి, ఈ కార్యక్రమమును చేయాలని వారు సంకల్పించుకున్నారు. విజయవాడలోని ప్రతీపేటలో, అక్కడ స్థానికముగా వున్న విద్యార్థులు, ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఇంటింటికి జై ఆంధ్రా నినాదాలతో, జై ఆంధ్రా పతాకాలను ఎగురవేసి కంతసొమ్మును విరాళాలుగా సేకరించి దానిని ఎన్.జి.ఓ.ల సహాయం పొందుగా సమర్పించాలని ఈ అసోసియేషన్ కార్యదర్శి కుమారి చెన్నుపాటి లక్ష్మి ప్రకటించారు.

విజయవాడ రిక్షా కార్మికులకు అభినందనలు

విజయవాడ, జనవరి 17: శ్రీమతి ఇందిరాగాంధి ఆనుయాయులైన మితవాద కమ్యూనిస్టు పార్టీవారు విజయవాడలో నిన్న అనవసరంగా రిక్షా కార్మికులను సమ్మె చేయవలసిందిగా పిలుపు ఇచ్చారు. మితవాద కమ్యూనిస్టుపార్టీ స్వభావాన్ని అందరితోపాటు రిక్షా కార్మికులు కూడా బాగా గుర్తించి వారి సమ్మె పిలుపును తిరస్కరించి రిక్షాలు మామూలుగా నడిపినందుకుగాను రిక్షా కార్మికులను, వారి సంఘాలను అభినందిస్తున్నాము "అని విద్యార్థి యువజన సమాఖ్య వ్యవస్థాపకుడు నాయుడు సాంబశివరావు ప్రకటించారు.

—:o:—

గుంటూరులో విద్యార్థి నాయకుల అరెస్టు: ప్రజాపరిషత్ వివర్యు

గుంటూరు, జనవరి 17 : పాతగుంటూరులో శాంతియుతంగా ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థి నాయకులు శ్రీయుతులు మాదల శ్రీమన్నారాయణమూర్తి, రామచంద్రరావు, సూర్యప్రకాశరాజు, వెంకటేశ్వర్లును పాతగుంటూరు పోలీసు స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేయటాన్ని గుంటూరుజిల్లా ఆంధ్ర ప్రజాపరిషత్ కార్యదర్శి శ్రీ రాయన్న తీవ్రంగా నిరసించి ఖండిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రసాదంపాడులో జై ఆంధ్ర ప్రభలతో పెద్ద ఊరేగింపు

ప్రసాదంపాడు, జనవరి 17 : విజయవాడ శాలూకా ప్రసాదంపాడు గ్రామ యువజన సంఘంవారు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం గత 54 రోజులుగా రిలేనిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు. కేంద్ర కార్యాచరణ సమితి పిలుపునందుకొని గ్రామ ప్రజలు యీనెల 14వ తేదీన సంక్రాంతి పండుగ వేడుకలు పూర్తిగా మానుకొని, మృతవీరులకు జోహారు లర్పిస్తూ, జైఆంధ్ర నినాదాలతో ఎడ్లబండ్ల మీద జైఆంధ్ర ప్రభలుకట్టి రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, విడమానూరు గ్రామాలలో పూరేగింపు జరిపారు. సుమారు 70 ఎడ్లబండ్లు పాల్గొన్న ఈపూరేగింపులో వేయి మందికి పైగా స్త్రీలు, పురుషులు, పాల్గొన్నారు. స్థానిక రైతు శ్రీ వల్లూరు రాధాకృష్ణ తనబండిపూరేగింపు అగ్రభాగాన ఉండుటకుగాను రు 125 రూపాయలువేలం పాటలో పాడుకొనుట విశేషం.

ఈ పూరేగింపు గ్రామ సర్పంచ్ శ్రీ కొమ్మావెంకటరత్నం, సంఘ అధ్యక్షుడు శ్రీ కొమ్మాసుబ్బారావు పర్యవేక్షణలో దిగ్విజయంగా జరిగింది.

న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

విజయవాడ, జనవరి 17: నేడు న్యాయవాదులు రిలేనిరాహార దీక్షలో శ్రీయుతులు ఏ. వి. కృష్ణమూర్తి, అన్న. బి. రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు. నిన్న బార్ అసోసియేషన్‌వద్ద శ్రీ మోదుకూరు వెంకటేశ్వరరావు, శ్రీ పి. కె.ఆర్. మూర్తి రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం గుంటూరు ముస్లింల విజ్ఞప్తి

గుంటూరు, జనవరి 17 : ఈద్ పండుగ సందర్భంగా ముస్లిమ్‌లు ఈ లోజున కాంగ్రెస్‌ను ఆంధ్రలో రక్షించుటకు ప్రత్యేకఆంధ్ర ప్రకటించవలసిందిగా ప్రధానికి టెలిగ్రాముల ద్వారా పంపినట్లు నాదాపత్రే ముస్లిపాలేగం ఎమ్. ఎల్. ఏ. మరు మ్మద్ అబ్బాస్ ఎటిమ్ మాజీ ఎమ్. ఎల్. ఏ. తెలియచేస్తున్నారు.

ఎన్. జి. వోలకు సహాయం నవస్య

గుంటూరు పట్టణ ఎన్. జి. ఓ. సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ జె. జక్రయ్య తమకు జీతంవరకు ఎటువంటి సహాయం అందలేదని సహాయం అందిన వెంటనే సహాయ కార్యక్రమాలను చేపడతామని 40 కిలోల బియ్యంఎన్. జి. ఓ. ల పూచీమీద రైస్ మిల్లర్లు అమ్మేస్తారని, కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకువారు ఇదివరకే వాగ్దానం చేసిన ప్రకారం జీతంవరకు ఇస్తామన్న అప్పు ఇవ్వలేదని తెలియచేశారు.

5గురి అరెస్టు

5 గురు ప్రజా పరిషత్ కార్యకర్తలను పోలీసు అధికారులు ఫణిపూర్ స్టేషన్‌వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగినందున అరెస్టు చేశారు.

"రాయలసీమలో ఉద్యమం తగ్గుముఖం పట్టలేదు"

ఆకాశవాణి వార్తలను ఖండిస్తూ ఆంధ్ర మహాసభ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జనవరి 17 : రాష్ట్రోద్యమం రాయలసీమలో తగ్గుముఖం పట్టిందని, మొత్తం మీద ప్రశాంత పరిస్థితి నెలకొంటున్నట్లు ఆకాశవాణి ద్వారా ఆంధ్ర ప్రభుత్వం అబద్ధాలు పలికించడం సబబుగాదని 16 రోజులుపాటు రాయలసీమలో పర్యటించిన ఆంధ్ర మహాసభ కేంద్ర కార్యాచరణ సంఘ కార్యదర్శి శ్రీ త్రిపురనేని శివప్రసాదరావు పత్రికా ప్రకటనలో తెలియ జేస్తున్నారు.

రాయలసీమలోని 65 మంది శాసన సభ్యులలో 15 మంది మాత్రమే ముఖ్యమంత్రిని బలపరుస్తున్నారు. అందులోని ఒక్క కడప జిల్లాలో 5 గురు మాత్రమే దీనిపట్టి 27.07 శాతం ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారని రిలే నిరాహారదీక్ష శిబిరంలేని గ్రామమే లేదు. ఒక్క టీగూడాలేదు. సభలకు అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరు అవుతున్నారు. రాష్ట్రమొస్తే రాయలసీమ సంగతి ఏమిటని ఏ ఒక్కరూ నమ్మలేదు. నా మిత్రులను ప్రశ్నించలేదు. రాయలసీమకు వచ్చే పత్రికలు బెంగుళూరు, మద్రాసులనుండి వస్తాయి. ఆ ప్రాంత వార్తలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంవల్ల మనవార్తలు వాళ్లకు, వాళ్లవార్తలు మనకు అంత సయోధ్యలేకుండా ఉన్నదేగాని ఉద్యమ తీవ్రత అంతా ఒకే విధంగా ఉన్న తప్పక రాష్ట్రసిద్ధి జరిగితీరుతుంది.

కేంద్ర వ్యాపార సంకం వర్తకులు ప్రతి రోజు కొన్ని లక్షలు మన ప్రాంతంలో కడుతున్నారన్న వార్తలు ప్రతి ఆంధ్రాభిమానిని దహించి వేస్తున్నాయి. ఇకపైనైనా ఒక్కసారుడా కట్టకుండా ఉండేటట్లు రాష్ట్రాభిమాన వర్తకులకు నా విజ్ఞప్తి.

దక్షిణంలో కాంగ్రెసును కొంతమంది పట్టకంగా గ్రహణం పట్టినా, తమిళనాడులో పూర్తి గ్రహణం పట్టినట్లే రాష్ట్ర నిర్మాణాన్ని కేంద్రం అలక్ష్యం చేస్తే ఇచ్చట గూడా పూర్తి గ్రహణం పట్టితీరుతుందని, మైసూర్ కూడా స్పష్టి వెంటే అవకాశం లేక పోలేదు దీనికి ప్రధానే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

అవురంగాబాదులో కొందరు మహారాష్ట్ర శాసన సభ్యులతో ప్రజల విజ్ఞప్తిని ప్రధాని ముల్కీపై అందజేయటాన్నిబట్టి ప్రజలెంతో ఆమోదం పొందిన వెంటనే ముల్కీ పట్టు నిబంధనలు పూర్వం నైజాం సమాజ క్రింద గల మైసూరు, మహారాష్ట్ర ప్రజలు గూడా కేంద్రంపై ధ్వజమెత్తే అవకాశం ఉన్నదన్నారు.

సినిమా ప్రకటనలు









Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ఎన్.జి.ఓ.లకు సహాయం: సినీ ఎగ్జిబిటర్లకు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 17 : ఎన్. జి. వో.లకు సహాయ కార్యక్రమంలో భాగంగా, ప్రతి టిక్కెట్‌కు పదిపైసల చొప్పున స్వచ్ఛందంగా "ఎన్. జి. వో.ల సహాయవిధి" కొరకువసూలు చేయవలసిందిగా సినీఎగ్జిబిటర్లను ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. వి. ఎల్. నరసింహారావు, ఆంధ్రసేన కేంద్ర సహాయ సంఘ సభ్యులు నెక్కంటి వెంకట్రావు ఆంధ్రప్రజా సంఘం తరపున కె. ఎస్.రామారావు కాకాని బ్రిగేడ్ తరపున జయప్రకాశ్ ఆంధ్ర బహుజన విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ విహారిలాలుఆంధ్ర లిబరేషన్‌కోర్ తరపున ఐ. ఎన్. రాజకుమార్ విద్యార్థి కార్యాచరణ సంఘ అధ్యక్షుడు శ్రీ ఏ. టి. ఎం. ప్రసాద్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో క్రియాశీలపాత్ర వహించి 'నిప్పులాంటి నిజం' బయట పెట్టి ముక్కోటి ఆంధ్రులకళ్లు తెరవనిది ఎన్. జి. వో.లేనని వారు కూడా మూడు మాసముల నుండి సమ్మె చేస్తున్నారని, వారిని ఒకసంఘటనపెట్టి సహాయపడటం ప్రతిఒక్క ఆంధ్రుడి బాధ్యత అని వీరి విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

12 జిల్లాలో గల అన్ని సినిమా థియేటర్ యజమానులు మమ్మల్ని నిరాకరణ ఉద్యమంలో ఒక నిర్ణయానికి వచ్చి పేర్స్‌టాక్స్ మరియు బంగ్లాదేశ్ టాక్స్‌లను జనవరి 21 తరువాత నిరాకరించి ఎన్. జి. వో. సహాయ విధికి ఇవ్వవలసిందిగా వీరుకోరారు.

జనవరి 21 తరువాత అన్ని జిల్లాలలో ఆంధ్రసేన శాఖాధికారులు, విద్యార్థి యువజన సంఘాలు పై కార్యక్రమమును అమలు జరపడానికి సంసిద్ధంగా ఉండాలని వీరువిజ్ఞప్తి చేశారు.

—:o:—

విజయనగరంలో అరెస్టులు

విశాఖపట్నం, జనవరి 17 : విజయనగరంలో మన్ను మిషెరాజ్జాలు ధిక్కరించినందుకు అరెస్టయిన వారిలో స్థానిక ఎం.ఆర్. కళాశాల అధ్యాపకులు పి. ఎల్. బి. రాజు, సురేష్, డి. ఎల్. సత్యనారాయణకూడా వున్నారు. శ్రీఆనంద గజపతి రాజును, ఎం. ఎల్. ఏ. శ్రీ పద్మనాభ రాజును కూడా నిన్న అరెస్టు చేశారు. వీరి సందర్శన విశాఖ సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిసింది. (స్వ)